www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
06.04.2024
సంపుటి:2 సంచిక: 176


# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## తొలి తెలుగు యాంకర్ శాంతి స్వరూప్ కన్నుమూత



- గుండెపోటుతో యశోదలో చికిత్స
- చికిత్స పొందుతూనే మృతి
- సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్, చంద్రబాబు సంతాపం

వివరాలు 2లో



# ఎన్నికల తర్వాత ఇండియా ప్రధాని ఖరారు

- కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
- న్యాయ్‌పత్ర పేరుతో మేనిఫెస్టో
- 50శాతం రిజర్వేషన్ పరిమితి పెంపు
- దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కుల గణన నిర్వహణ
- రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే వారితో మా పోరాటం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్య నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులు న్యాయ్‌పత్ర పేరుతో ఢిల్లీలో మేనిఫెస్టోను శుక్రవారం ప్రకటించారు. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో న్యాయ్పత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసింది కాంగ్రెస్. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమం సూత్రాలపై ఈ మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్య నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులు న్యాయ్‌పత్ర పేరుతో ఢిల్లీలో మేనిఫెస్టోను శుక్రవారం ప్రకటించారు. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

### కాంగ్రెస్ ఎన్నికల హామీలు ఇవే

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు 50శాతం ఇస్తున్న రిజర్వేషన్ పరిమితి పెంచడం కోసం రాజ్యాంగ సవరణ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో పది శాతం EWS కోటా అన్ని కులాలు, వర్గాలకు వివక్ష లేకుండా అందగజేత ప్రజలందరి ఆరోగ్య సంరక్షణ కోసం రూ.25 లక్షల వరకు నగదు రహిత బీమా పేద మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆర్థిక సాయం కిసాన్ న్యాయ్ పేరుతో రైతులకు భరోసా కనీస మద్దతు ధర చట్టం విద్యార్థులకు రూ.లక్ష ఆర్థిక సాయం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో న్యాయ్పత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసింది కాంగ్రెస్. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమం సూత్రాలపై

మిగతా 2లో




### రైతులకు రుణమాఫీ

రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేసిన పోస్టులను ఏడాదిలో భర్తీ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్ రెట్టింపు రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ ప్రతి జిల్లాలో లైబ్రరీలతో కూడిన అంబేడ్కర్ భవనాలు వైద్యులు, వైద్యసిబ్బందిపై దాడికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఉపాధి హామీ పథకం కూలీ రోజుకు రూ.400కు పెంపు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో న్యాయ్పత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసింది కాంగ్రెస్. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమం సూత్రాలపై ఈ మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపింది.





# లత్కోర్ల ప్రభుత్వమిది

### ముఖ్యమంత్రికి మార్కెట్ లో తులం బంగారం దొరుకుతలేదా?

- కరీంనగర్ ను ఎడారి చేశారు
- చేనేతలను ఆదుకోకపోతే ఊరుకోం
- నీటి నిర్వహణ చేతకాదా?
- రోజూ సమీక్షలు ఎందుకు పెట్టడం లేదు
- చేనేతలను నిరోధ్ లు అమ్ముకోమంటారా?
- బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల బిల్లులు చెల్లించాలి
- సర్కారును కోర్టుకు గుంజుతాం
- ఒక్కహామీ అయినా నెరవేర్చారా?
- కాంగ్రెస్ దొంగహామీలను జనం నమ్మరు
- మీడియా సమావేశంలో కేసీఆర్

**పొలంబాటలో భాగంగా పంటపొలాల పరిశీలన**

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

చేనేత కార్మికులు, రైతులపై అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మాట్లాడుతూ.. 'రైతుబంధు అడిగితే ఓ మంత్రి చెప్పుతో కొట్టమంటడు. రైతులను చెప్పుతో కొడుతరా? నేను ఇదివరకే చెప్పాను. రైతులకు చెప్పులు ఉంటయ్. బందోబస్త్‌గా ఉంటయ్. వాళ్లకు తిక్కరేగి మర్రేస్తే మీ గతి ఏమైతదని ఆలోచించుకోమని చెప్పాను. సిరిసిల్లలో కార్మికులు చనిపోయే పరిస్థితి ఉంది. ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యేటట్టున్నయ్ అంటే.. ఇంకో కాంగ్రెసోడు.. ఏం పోయింది వాళ్లను నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకొమ్మని బతుకమ్మంటున్నడు. నిరోధ్‌లు అమ్ముకొని బతుకాలారా? కుక్కల కొడుకుల్లారా?

మిగతా 2లో



### ప్రభుత్వాన్ని కోర్టుకు ఈడుస్తాం..

'బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాలు బిల్లులన్నీ విడుదల చేయాలి. చేనేత కార్మికులకు నేను చెప్పాను. పార్టీ నుంచి వకీళ్ల ఫీజులు చెల్లిస్తాం. ప్రభుత్వాన్ని కోర్టుకు గుంజుదాం.. మీరు భయపడాల్సింది లేదు. కొట్లాడుదామని చెప్పాం. రేపు ధర్నా తర్వాత స్పందించకపోతే.. ఆర్డర్లు రాకపోతే ఖచ్చితంగా హైకోర్టులో దావా వేస్తాం. ప్రతి ఊరిలో ధర్నాలు పెడుతాం. ఎక్కడెక్కడ చేనేత కార్మికులకు బాధలు ఉన్నయో.. రాష్ట్రాన్ని రణరంగం చేసి మిమ్మల్ని ఫుట్‌బాల్ ఆడుతాం.. మిమ్మల్ని వదిలిపెట్టం బిడ్డా జాగ్రత్త. మా వినోద్ పెద్ద అడ్వకేట్. ఈయనే కేసు వేయాలి. వినోద్ మీరే కేసు వేయండి. ఇంకా ఏం మాట్లాడుతున్నరు. చేనేత కార్మికులు మొన్నటి దాకా దొబ్బి తిన్నరట. దొబ్బితిన్నారంటారా దొంగనా కొడుకుల్లారా? దొబ్బితిన్నారంటా?. కార్మికులు కష్టం చేశారు. ప్రభుత్వం ఆర్డర్లు ఇస్తే నేసి ప్రజలకు పంపారు. ఏం లేని అవ్వలకు, అక్కాచెల్లెల్లకు బతుకమ్మ చీరలు వెళ్లాయి. రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకగా వెళ్లాయి. కార్మికులు బతికారు.. పేదల ప్రజలకు అందాయి. కార్మికులకో ఉపాధి మార్గం దొరికింది. ఇవాళ పదేళ్ల కింద తెలంగాణలో చేనేత కార్మికులు బతుకు ఏముండెనో.. మళ్లీ చేనేత కార్మికులకు ఆ పరిస్థితిని ఈ గవర్నమెంట్ తీసుకువచ్చింది. మూడు నాలుగు నెలల్లో ఇంత పెద్ద కథ' అన్నారు.

## కవితకు కొత్త చిక్కు

- రంగంలోకి సీబీఐ
- జైల్లోనే ప్రశ్నిస్తామంటున్న దర్యాప్తు సంస్థ
- ఐదునెలల తర్వాత మరోసారి సీబీఐ నోటీసులు
- సీబీఐ కేసు పెడితే కవితకు బెయిల్ కష్టమేనా?
- సుప్రీంకోర్టులో పెండింగ్ లో కేసు

వివరాలు 2లో

## రాహుల్ ఎన్నటికీ ప్రధాని కాలేడు

- కాంగ్రెస్ కు ఇంకా వంద రోజులు పూర్తికాలేదా?
- రుణమాఫీ చేసేందుకు డిసెంబర్ 9 ఇంకా రాలేదా?
- హామీలతో కాంగ్రెస్ ఎన్నికల స్టంట్ చేస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 2లో




## కంగన టంగ్ స్లిప్

- భారత తొలిప్రధాని నేతాజీ అంటూ స్టేట్ మెంట్
- సోషల్ మీడియాలో ఫుల్ వైరల్
- నెటిజన్ల తీవ్ర ఆగ్రహం

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

నటి, మండి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. భారత తొలి ప్రధాని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆమె అనడమే అందుకు కారణం. ఒక ఇంటర్వ్యూలో

మిగతా 2లో

## రైతులకు ఇచ్చిన హామీలు అమలెప్పుడు

- ఆన్సర్‌మీ అంటూ మిస్టర్ రేవంత్‌రెడ్డి
- బీజేపీ నేత డీకే అరుణ

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తావు..మిస్టర్ రేవంత్‌రెడ్డి ఆన్సర్‌మీ అంటూ బీజేపీ నేత డీకే అరుణ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినప్పటికీ ఆరు గ్యారంటీలను ఇంకా అమలు చేయలేదని మండిపడ్డారు. రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద రూ.15వేల ఆర్థిక సాయం, అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణపేటలో నిర్వహించిన రైతు దీక్షలో పాల్గొన్న ఆమె కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని డీకే అరుణ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నా అక్కడి ప్రాజెక్టుల నుంచి నీటిని వదిలేలా చర్యలు తీసుకొని తెలంగాణలో ఎండిపోతున్న పంటలను కాపాడాలన్న ధ్యాస లేదని కన్నెర్ర చేశారు. విపత్కర పరిస్థితులలో రైతులను ఎలా ఆదుకోవాలన్న సోయే ముఖ్యమంత్రికి లేదని మండిపడ్డారు. రైతులకు లేనిపోని ఆశలు చూపి వారి అడియాశలు చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## ఉప్పల్ మ్యాచ్‌లో రేవంత్ సందడి

- హీరో వెంకటేశ్‌తో కలిసి మ్యాచ్ చూసిన ముఖ్యమంత్రి
- సీఎం సీఎం అంటూ ఫ్యాన్స్ నినాదాలు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి సందడి చేశారు. హైదరాబాద్ చెన్నై మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరుగుతున్న సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో

మిగతా 2లో



# లత్కోర్ల ప్రభుత్వమిది

మొదటిపేజీ తరువాయి

మీరు మనుషులా? లక్షలాదిగా ఉండే చేనేత కార్మికుల మనోభావాలు దెబ్బతీస్తారా? ఇస్తే ఇచ్చారు.. చేతగాకపోతే ఇవ్వకండి గానీ.. నిరోధ్‌లు అమ్ముకొని, పాపడాలు అమ్ముకొని బతుకుమంటే మనుషుల్లా కనిపిస్తలేరా? చేనేత కార్మికులే పులులై గర్జించి మిమ్మల్ని తరిమికొడుతరు జాగ్రత్త అని హెచ్చరిస్తున్నా'నన్నారు.



### ఉన్నది లత్కోర్ల ప్రభుత్వం..

'నాకు ఇంకో విషయం అర్థం కావడం లేదు. మొన్న సూర్యాపేటలో అడిగిన. కొత్తగా పీకి పడగొట్టింది ఏమీ లేదు. మీతోని ఏం కాదు. మీ ప్రభుత్వమే లత్కోర్ల ప్రభుత్వం ఉన్నది. అడ్డమైన మాటలు మాట్లాడి 1.8ఓట్లు ఎక్కువ వచ్చి గెలిచారు. మేం ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నాం. మాకు 37శాతం ఓట్లు వచ్చాయి.. మీకు 38.8 ఓట్లు వచ్చాయి. 1.8 ఓట్లు ఎక్కువ లత్కోర్ వాగ్ధానాలతో వచ్చాయి. ఉల్టా, సీదా వాగ్ధానాలతో.. తులం బంగారానికి కొందరు.. రూ.12లక్షల దళిత బంధు వస్తది కొందరు.. రూ.4వేల పెన్షన్ వస్తదని కొందరు మోసపోయారు. రూ.2లక్షల రుణమాఫీకి కొందరు మోసపోయారు. రూ.500 బోనస్ ఇస్తరని కొందరు మోసపోయారు. మహిళలకు స్కూటీ ఇస్తమని చెప్పడంతో కొందరు మోసపోయారు. బిడ్డా వారే మీకు కర్రుకాచి వాతపెడుతరు' అంటూ మండిపడ్డారు.

కళ్యాణలక్ష్మికి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పిండ్రు.. మార్కెట్‌లో ముఖ్యమంత్రికి, మంత్రులకు తులం బంగారం కొందామంటే దొరకట్లేదా? అని ప్రశ్నించారు. తులం బంగారం ఎందుకు ఇస్తలేరని నిలదీశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన అనంతరం.. సిరిసిల్లలో కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న 3, 4, 5వ తేదీల్లో విపరీతమైన పెండ్లిళ్లు జరిగాయని.. తులం బంగారం వస్తదేమో అని వాళ్లంతా ఆశపడ్డారని తెలిపారు. ఆ ఆశతోనే మీకు ఓటు వేశారని.. అందుకే మీకు అధికారం వచ్చిందని వివరించారు. తులం బంగారం ఇవ్వకపోతే వాళ్లంతా మిమ్మల్ని తరుముతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కర్రుకాల్చి వాతపెడతారని పేర్కొన్నారు. 'ఎన్ని వాగ్ధానాలు ఎగ్గొట్టారు? మూడు నెలల్లో ఇంత ఆగమా? గొర్రెల యూనిట్లు ఇస్తారనే ఆశతో యాదవ సోదరులు వందల కోట్లు కట్టి ఉన్నారు.. కానీ గొర్రెల యూనిట్లు బంద్ చేసిండ్రు. దానిపై మిమ్మల్ని శిక్షించేందుకు యాదవ సోదరులు రెడీగా ఉన్నారు. ' అని కేసీఆర్ అన్నారు. ' మేం 1.30 లక్షల మందికి దళితబంధు మంజూరు చేశాం. మేం 10 లక్షలు ఇచ్చే వాళ్లం.. మీరు 12 లక్షలు ఇస్తామని అన్నారు. దాని మీద కూడా ఉలుకులేదు పలుకు లేదు. మేం రిలీజ్ చేసిన డబ్బు కూడా ఫ్రీజ్ చేశారు. అని పేర్కొన్నారు. ఇటువంటి మొద్దు నిద్రపోయే సర్కార్‌కు బరతలు పెట్టుకుని వాయించుడే కరెక్ట్ అని దళిత సోదరులకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలకు వచ్చే వీళ్లను నిలదీయాలని పిలుపునిచ్చారు. అన్న వస్త్రాం ఇస్తారని వెళ్తే.. ఉన్న వస్త్రం ఉడుచుకుపోయిందన్నట్టుగా రాష్ట్రంలో పరిస్థితి మారిందన్నారు. 12 లక్షలు ఇస్తారని మీకు ఓటేస్తే.. పాత 10 లక్షలు మంజూరు చేసుడు లేదు.. కొత్త దానిపై ఊసే లేదని మండిపడ్డారు. దళిత పులులు ఎక్కడికక్కడ గర్జించాలి.. కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ రాకముందు మహత్తరమైన ఇందిరమ్మ రాజ్యంలో రూ..200 పింఛన్లు ఉండేది. కేవలం 200 ఇచ్చి మీరు చేతులు దులుపుకున్నారు. కానీ మేం వచ్చాక 200 రూపాయలను రూ.2వేలు చేసినం. దంపతులు ఇద్దరికి చెరో 200 ఇచ్చినా నాలుగొందలే వస్తది. ముగ్గురికి ఇస్తే ఆరొందలే వస్తది. అదే మనం రెండు వేలు చేసినం కాబట్టి ఒకరికి ఇచ్చినా సరిపోతుందని అనుకున్నాం. అందుకే ఇంటికి ఒకరికి రెండు వేల పింఛన్ ఇచ్చినం. అలా రాష్ట్రంలో దాదాపు 30 లక్షల పింఛన్లు ఉన్నాయి. మేం 2 వేలు ఇస్తే.. మీరు నాలుగు వేలు ఇస్తామని మాట ఇచ్చిండ్రు. అంటే ఇంట్లో ముసలమ్మ ముసలయ్య ఉంటే ఇద్దరికీ ఇస్తామని చెప్పిండ్రు. వాళ్లు ఇంకో 30 లక్షల మంది ఉన్నారు. అంటే మీరు ఎంతమందికి ఎగనామం పెట్టిండ్రు. ఒక నెల అయితే 2వేల పింఛన్లు ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగు వేలు లేవు.. మన్ను లేవు.. ఇంకా సిగ్గులేకుండా మీ పాలనను రిఫరెండం అని చెబుతారు. 30 లక్షల కుటుంబాలకు 2 వేలు పాతది మినహాయిస్తే.. డబుల్ ఇస్తామన్నారు కాబట్టి నెలకు 6 వేలు బాకీ ఉన్నారు. నాలుగు నెలలు అయ్యింది.. ప్రతి వృద్ధాప్య పింఛన్ల మీద కాంగ్రెస్ పెట్టిన ఎగనామం 24వేల రూపాయలు. వాళ్లకు ఈ డబ్బు కట్టియ్యాలి. వాటిని కట్టిచ్చేదాకా వేటాడతాం. లేదంటే ఇదేనా రిఫరెండం అని వృద్ధాప్య పింఛన్లు తీసుకునేవాళ్లు కర్రుకాల్చి వాత పెట్టాలి. దీన్ని ప్రజలు రిఫరెండంగా తీసుకోవాలి.' అని కేసీఆర్ అన్నారు. దళితులకు మోసం... రైతులకు మోసం.. యాదవ సోదరులకు మోసం.. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని వాగ్దానం చేసిన మోసం.. మహిళలకు మహాలక్ష్మీ అని పేరు పెట్టి నెలకు 2 వేలు ఇస్తామన్నారు. అది కూడా మోసమే. వీళ్లందరికీ శఠగోపం పెట్టిండ్రు. అని కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో తాగునీటి సరఫరా లేక ప్రజలు ట్యాంకర్‌లు కొనుగోలు చేస్తుండటంపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తాము అద్భుతంగా నడిపిన మిషన్ భగీరథ స్కీమ్‌ను కాంగ్రెస్ సర్కారు ఎందుకు నడపలేకపోతున్నదని ప్రశ్నించారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్‌లో పర్యటించిన కేసీఆర్.. సాయంత్రం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు.

'హైదరాబాద్‌లో మళ్ల ట్యాంకర్‌లు ఎందుకు వస్తున్నయ్..? ప్రజలు ఎందుకు ట్యాంకర్‌లు కొంటున్నరు..? ఆ కర్మ ఎందుకు పట్టింది ప్రజలకు..? ప్రభుత్వం సమాధానం చెప్పాలె. మేం హైదరాబాద్‌లో ప్రతి ఇంటికి 20 వేల లీటర్ల ఉచిత తాగునీళ్లు ఇచ్చినం. ఇప్పుడు బిల్లులు వస్తున్నయ్ నీళ్లకు. ప్రభుత్వానికి చీము, నెత్తురు, పౌరుషం ఉంటే.. హైదరాబాద్ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టకముందే మేల్కోవాలి. ప్రభుత్వ పెద్దలారా ట్యాంకర్‌లను ఉచితంగా సప్లయ్ చేయండి. ఇది నేను డిమాండ్ చేసి అడుగుతున్నా. మీకు ప్రజల మీద ప్రేమ ఉంటే ఉచితంగా నీటి ట్యాంకర్‌లను సప్లయ్ చేయండి. లేదంటే మిమ్ములను దోషులుగా పరిగణిస్తరు హైదరాబాద్ ప్రజలు. పరిగణించాలె కూడా' అని కేసీఆర్ మండిపడ్డారు.

'నీటి సరఫరాపై అసలు మీరు సమీక్ష చేస్తున్నరా..? పొద్దు మాపున సమీక్ష చేయాలె. సీఎంవోలో ఒక అధికారి ఉండాలె. ప్రజల తాగునీళ్లు అంటే మీకు తమాషాగా ఉందా..? ఎందుకు ఎండబెడుతున్నరు హైదరాబాదీల గొంతులను..? నీళ్లు లేకనా.. స్కీమ్ లేకనా..? బంగారం లాంటి మిషన్ భగీరథ స్కీమ్ ఉండంగా ఎందుకిట్ల చేస్తున్నరు..? మీరు ఇప్పటికైనా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని గోదావరి మొదలు కాగానే నీళ్లను ఎట్ల ఎత్తిపోయాలనే దానికి రెడీ కండి. లేదంటే మేం రెడీ అయితం. ఎట్ల జెయ్యాల్నో అట్ల జేస్తం. మేం చూపిస్తం తమాషా మీకు. రాష్ట్రం రణరంగమైనా మంచిదే' అని ఆయన హెచ్చరించారు.

# ఎన్నికల తర్వాత ఇండియా ప్రధాని ఖరారు

మొదటిపేజీ తరువాయి

ఈ మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపింది.

### "మా మేనిఫెస్టోను పేద ప్రజలకు అంకితం ఇస్తున్నాం

దేశ రాజకీయ చరిత్రలో న్యాయ పత్రాలుగా దీనిని ప్రజలు గుర్తుంచుకుంటారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అందిస్తామన్న ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు దీనిలో ఉన్నాయి. మోదీ హయాంలో ఒక్కటైనా పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చారా? కేవలం తిట్లు తప్పితే ఆయన పాలనలో మరేమీ మేం వినలేదు. ప్రతిపక్ష నాయకులను జైళ్లలో పెడుతున్నారు. ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించడంలేదు. మా పార్టీపై రూ.3,500 కోట్ల ఫైన్ విధించారు. నేడు మాపై జరిగినవి రేపు మీడియాపై కూడా జరగవచ్చు. దేశ ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ప్రజలు ఏకమై పోరాడి మోదీని గద్దె దించాలి. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ హామీలును వారికి చెప్పాలి. అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని బీజేపీ మమ్మల్ని నిందిస్తోంది. ప్రధాని ఇప్పటి వరకు భయపడి మణిపుర్ వెళ్లలేదు, మా నేత రాహుల్ అక్కడికి వెళ్లారు. భయపడే నాయకుడు దేశానికి మంచి చేయలేరు",




### రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే వారితో మా పోరాటం

రాహుల్ 'దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్న వారికి, వాటిని పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్న వారికి మధ్య ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు నెలకొంది. ఈ పోరాటంలో గెలిచిన తర్వాత, అత్యధిక మంది ప్రజల ప్రయోజనాలను చూసుకోవడం చాలా ముఖ్యం అని మేము నమ్ముతున్నాము. భారత్ రెండు లేదా మూడు పెద్ద వ్యాపారాల కోసం నడవదు. మెజారిటీ ప్రజల కోసం పనిచేస్తుంది. మనది గుత్తాధిపత్యం ఉండే దేశం కాదు. వ్యాపారాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండే దేశం. ఇవి ప్రాథమికంగా భిన్నమైన ఎన్నికలు.' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### 'ఇండియా' ప్రధాని ఖరారు అప్పుడే'

ఇది కాంగ్రెస్ తయారు చేసిన మేనిఫెస్టో కాదన్న రాహుల్, రైతులు, మహిళలు, శ్రామికుల మేనిఫెస్టోగా అభివర్ణించారు. దేశంలోని అన్నివర్గాల ప్రజలతో మాట్లాడాకే మేనిఫెస్టో రూపొందించామని తెలిపారు. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీ నిధులెలా సమకూర్చుకుందో తేటతెల్లమైందని, సీబీఐ, ఈడీని ప్రయోగించి నిధులెలా సమకూర్చుకుందో రుజువైందని ఆరోపించారు. తమ పార్టీ బ్యాంక్ ఖాతాను సీజ్ చేశారన్న రాహుల్ సీబీఐ, ఈడీని ప్రయోగించి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇవి 2024 ఎన్నికలు కావు అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు యుద్ధం అని అన్నారు. భావసారూప్య పార్టీలతో ఎన్నికల బరిలోకి దిగామని తెలిపారు. విజయం సాధించాక భాగస్వామ్య పార్టీలన్నీ ప్రధాని ఎవరనేది నిర్ణయిస్తాయని చెప్పారు.

# తొలి తెలుగు యాంకర్ శాంతి స్వరూప్ కన్నుమూత

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



తొలి తెలుగు యాంకర్, న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్నుమూశారు. గుండెపోటుకు గురైన ఆయన హైదరాబాద్‌లోని యశోదా హాస్పిటల్‌లో శుక్రవారం ఉదయం మృతిచెందారు. దూరదర్శన్ పేరు చెప్పగానే అందరికీ గుర్తుకు వచ్చేది శాంతి స్వరూప్. పేరుకు తగ్గట్టుగానే మాటల్లో, చేతల్లో ఆయన శాంతి స్వరూపుడే.. వార్తలు, సమాచారం, 'జాబులు జవాబులు', 'ధర్మసందేహాలు' కార్యక్రమం ఇలా దేనినైనా ప్రేక్షకుల మదిలోకి ప్ర'శాంతం'గా చొచ్చుకుపోయేలా చేసిన శాంతి స్వరూప్.. ప్రస్తుత తరం యాంకర్లకు ఆయనే గురువు అంటే అతిశయోక్తి కాదు. కాగా, శాంతి స్వరూప్ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలుగు నేలపై 1977 అక్టోబరు 23న నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి దూరదర్శన్ కార్యక్రమాలను ప్రారంభించారు. సోమాజీగూడలో స్టూడియో నుంచి మాట్లాడిన మొట్టమొదటి యాంకర్ శాంతిస్వరూప్. 1978లో ఆయన దూరదర్శన్‌లో ఉద్యోగిగా చేరారు. 1983 నవంబరు 14న తెలుగు వార్తా విభాగం ప్రారంభమైంది. మొట్టమొదటి న్యూస్ రీడర్‌గా ఆయనకే అవకాశం దక్కింది. ఆ రోజు బాలల దినోత్సవ ప్రారంభోత్సవ వేడుకలను ఓబీ వ్యాన్ లేకపోవడం వల్ల కేవలం కవరేజ్ మాత్రమే చేసి... ఆ కార్యక్రమానికి సంబంధించిన విజువల్స్ చూపుతూ వార్తలు చదివారు. ఎదురుగా స్క్రీన్‌పై కనిపిస్తున్న అక్షరాలను చూసి చదవడానికి ఇప్పటిలా టెలీ ప్రాంప్టర్లు లేవు. అందుకే విద్యార్థిలా వార్తలన్నీ ముందుగానే వల్లెవేసుకునేవారు శాంతిస్వరూప్. ఆయన వార్తలు చదువుతుంటే ఇరుగుపొరుగు వారితో మాట్లాడుతున్నట్లుగా, తోటివారికి చెబుతున్నట్లుగానో ఉండేది. ఇదే తెలుగువారిలో ఆయనకంటూ ఓ ప్రత్యేకతను తెచ్చిపెట్టింది.

# ఉప్పల్ మ్యాచ్‌లో రేవంత్ సందడి

మొదటిపేజీ తరువాయి

స్టేడియానికి చేరుకున్నారు. టాలీవుడ్ ప్రముఖ నటుడు వెంకటేశ్ తో కలిసి ఆయన మ్యాచ్ ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పటికే ఉప్పల్ స్టేడియం మొత్తం క్రికెట్ అభిమానులతో నిండిపోయింది. సీఎం రేవంత్ రెడ్డిని చూసిన క్రికెట్ అభిమానులు సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేశారు. అలాగే, టాలీవుడ్ ప్రముఖులు మెగాస్టార్ చిరంజీవి, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కూడా మ్యాచ్ వీక్షిస్తున్నారు. అభిమానుల కేరింతలతో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది.




# కవితకు కొత్త చిక్కు

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు వరుసగా చిక్కులు తప్పడం లేదు. మనీ లాండరింగ్ చేశారంటూ ఈడీ అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇప్పుడై జైల్లో ఉన్న కవితను ప్రశ్నిస్తామంటూ సీబీఐ రంగంలోకి వచ్చింది. తమకు అనుమతి కావాలని ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ ను విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇంటరాగేట్ చేయడానికి లేదా స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి అనుమతి కావాలని సీబీఐ ఆ పిటిషన్‌లో పేర్కొంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. తీహార్ జైల్లోనే కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించనున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అవినీతిపై సీబీఐ కేసు, మనీ లాండరింగ్ పై ఈడీ కేసులు నమోదయ్యాయి. సీబీఐ గతంలో కవిత ఇంటికి వచ్చి స్టేట్ మెంట్ రికార్డు చేసుకుంది. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ ఫిబ్రవరి 22న సీబీఐ కవితకు సీబీఐ జారీ చేసింది. ఫిబ్రవరి 26న తమ ఎదుట హాజరుకావాలని ఫ్రెష్‌గా సమన్లు పంపింది. కానీ కవిత తాను బిజీగా ఉన్నానని.. తన పిటిషన్ సుప్రీంకోర్టులో ఇంకా పెండింగ్ లో ఉందన్న కారణాలతో హాజరు కాలేదు. 2022 జులై తర్వాత లిక్కర్ స్కాం వెలుగులోకి రాగా.. దాదాపు ఐదు నెలల తర్వాత అదే ఏడాది డిసెంబర్ లో తొలిసారి సీబీఐ కవితకు నోటీసులు జారీ చేసింది. 2022, డిసెంబర్ 11న తొలిసారి సీబీఐ కవితను హైదరాబాద్ లోని ఆమె నివాసంలో విచారించింది. సీఆర్పీసీ 160 ప్రకారం సాక్షిగా సుమారు ఏడు గంటలకు పైగా ఆమె వాంగ్మూలాన్నినమోదు చేసింది. తర్వాత సీఆర్పీసీ 91 కింద ఈ కేసుకు సంబంధించిన ఏవైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని కోరుతూ నోటీసులు ఇచ్చింది. ఆ తర్వాత సీబీఐ నోటీసులు ఇచ్చినా కవిత హాజరు కాలేదు. కోర్టులో ఉన్న తన పిటిషన్‌ను కారణంగా చూపించారు. అయితే సీబీఐ అరెస్టు చేయలేదు. ఈడీ అరెస్టు చేయడంతో పాటు.. జైల్లో ఉండటంతో ప్రశ్నించేందుకు అనుమతి కోసం.. కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈడీ అరెస్టు చేయక ముందే ఆమె ఢిల్లీలో పలమార్లు విచారణకు హాజర్యాయరు. మూడు సార్లు.. 28 గంటల పాటు విచారణకు హాజరైన కవిత నుంచి ఈడీ కే స్టేట్ మెంట్ ను రికార్డు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం, సౌత్ గ్రూపు ఏర్పాటు, సౌత్ గ్రూప్ ఆప్ మధ్య జరిగిన వ్యవహారాలు, ఒప్పందాలు, సౌత్ గ్రూపులో కవిత పాత్ర, పెట్టిన పెట్టుబడులు, ముడుపులుగా ఇచ్చిన డబ్బులు, స్కాంలో భాగస్వాములైన నిందితులతో జరిపిన సమావేశాల గురించి సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఈ ప్రశ్నలపై కవిత ఇచ్చిన సమాధానాలతో రూపొందించిన పత్రాలపై సంతకాలు కూడా తీసుకున్నారు. ఆ తర్వాత ఎప్పుడూ నోటీసులు జారీ చేయలేదు. నేరుగా సోదాలకు వచ్చి అరెస్టు చేసింది. కవిత తన కుమారుడికి పరీక్షలు ఉన్నందున మధ్యంత బెయిల్ కావాలని కోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై గురువారం విచారణ పూర్తి అయింది. తీర్పు రిజర్వ్ చేశారు. సోమవారం న్యాయమూర్తి తీర్పు ప్రకటించాల్సి ఉంది. ఈ లోపే సీబీఐ.. తమ కవితను ప్రశ్నించాల్సి ఉందని పిటిషన్ వేయడంతో బెయిల్ పిటిషన్ పై తీర్పు అనుకూలంగా వస్తుందని చెప్పలేమని కవిత వర్గీయులు అంటున్నారు. కవితను సీబీఐ ఎప్పుడు ప్రశ్నిస్తుందో స్పష్టత రావాల్సి ఉంది. ఆరోపిస్తున్నారు.

# కంగన టంగ్ స్లిప్



మొదటిపేజీ తరువాయి

కంగన మాట్లాడుతూ.. "మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తొలి ప్రధాని బోస్ ఎక్కడికి వెళ్లారు..?" అని వ్యాఖ్యానించారు. దేశం కోసం పోరాడిన ఆయన్ను దేశంలోకి అడుగుపెట్టనివ్వలేదని అన్నారు. అయితే వ్యాఖ్యాత ఆమె మాటలను సరిచేశారు. కంగన ప్రకటనపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి వారి మాటలు తేలిగ్గా తీసుకోవద్దని, వీరంతా ఎక్కడ చదువుకున్నారంటూ విపక్ష నేతలు, నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆమె విద్యాశాఖ మంత్రి అయితే పరిస్థితి ఏంటో..? అంటూ కామెంట్లు పెట్టారు. గతంలోను ఈ నటి ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 2014లో ప్రధాని మోదీ ప్రధాని అయిన తర్వాతే దేశానికి అసలైన స్వాతంత్ర్యం వచ్చిందంటూ వ్యాఖ్యలు చేసి, విమర్శల పాలయ్యారు. ఆమెపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని అప్పట్లో పలువురు నేతలు డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే.. మండి నియోజకవర్గానికి జూన్ ఒకటిన ఓటింగ్ జరగనుంది. రాజవంశీయులకు కంచుకోటైన ఈ స్థానంలో ఆమె పోటీ ఆసక్తిగా మారింది.

# రాహుల్ ఎన్నటికీ ప్రధాని కాలేడు

విశాలభారతి,స్టేట్ బ్యూరో :



అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో నెరవేరుస్తామని చెప్పిందని, ఇప్పటికీ ఆ హామీలు నెరవేర్చలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. ఆ ఆరు గ్యారెంటీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కు ఇంకా వంద రోజులు పూర్తి కాలేదా? అని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ చేయడానికి డిసెంబర్ 9 ఇంకా రాలేదా? అని మండిపడ్డారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ బీజేపీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఆయనకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ శుక్రవారం అమలుకాని మరికొన్ని హామీలు ఇచ్చిందని, ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని తుక్కుగూడలో సభ నిర్వహిస్తున్నారని కిషన్ రెడ్డి ఫైరయ్యారు. రాహుల్ గాంధీ ఎన్నటికీ ప్రధాని అవ్వలేదని ఆయన విమర్శలు చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యాక రాహుల్ గాంధీ ఉంటారో విదేశాలకు వెళ్తారో కూడా తెలియదని ఎద్దేవాచేశారు. తెలంగాణలో 17 సీట్లు గెలిచి రాహుల్ పీఎం అయితేనే అన్ని గ్యారంటీలు అమలవుతాయని రేవంత్ అంటున్నారని, రేవంత్ మాటలు చూస్తే కాంగ్రెస్ గ్యారంటీలు అమలుకావని అర్థమవుతోందని పేర్కొన్నారు. ఒక పక్క పంటలు ఎండిపోతుంటే సభలు నిర్వహించడమేంటని కిషన్ రెడ్డి ఫైరయ్యారు. హామీలతో కాంగ్రెస్ ఎన్నికల స్టంట్ చేస్తోందని, కేసీఆర్ ఇలాగే తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. అందుకే ప్రజలు ఆయనను ఫాంహౌజ్ కు పంపారన్నారు. హామీలు అమలుచేయకుండా ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 40 సీట్లు కూడా గెలవదని ధ్వజమెత్తారు. కర్ణాటకలో 90 శాతం సీట్లు, కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో నాలుగింటికి నాలుగు సీట్లు బీజేపీ గెలవబోతోందని కిసన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దమ్ము, ధైర్యం ఉంటే ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.



# 26 స్థానాల్లో ఆర్జేడీ పోటీ

### ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

రానున్న లోక్‌సభ ఎన్నికలకు బిహార్ మహాకూటమి పొత్తులపై మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ కీలక వివరాలు వెల్లడించారు. ఆర్జేడీ 26 స్థానాల నుంచి పోటీ చేస్తుందని అయితే తమ పార్టీ కోటా నుంచి మూడు స్థానాలను ముఖేష్ సాహ్నీ పార్టీకి కేటాయించాలని నిర్ణయించామని చెప్పారు. గోపాల్‌గంజ్, ఝంఝూపూర్, మోతిహారి స్థానాలను ముఖేష్ సాహ్నీ పార్టీకి కేటాయించామని తెలిపారు. ఇక తేజస్వి యాదవ్ ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. ప్రధాని మాటలకు, చేతలకు పొంతన ఉండదని దుయ్యబట్టారు. బిహార్‌లో ప్రధాని మోదీ తొలి ర్యాలీలో ఆయన వ్యాఖ్యలను ఉద్దేశించి తేజస్వి యాదవ్ విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని బంధుప్రీతికి వ్యతిరేకంగా మాట్లాడారా అని ప్రశ్నించారు. ప్రధాని తన కూటమికి చెందిన కుటుంబ వారసత్వ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారని, మోదీ మాటలకు, చేతలకు పొంతన ఉండదని తేజస్వి యాదవ్ ఎద్దేవా చేశారు. మోదీ తన ఎన్నికల ప్రచారంలో ఎప్పుడూ వారసత్వ రాజకీయాలపై మాట్లాడతారని, కానీ బిహార్‌లో తన తొలి ప్రచార సభలోనే వారసత్వ రాజకీయ నేత తరపున ప్రచారం చేశారని విమర్శించారు. ప్రధాని మాటలకు, చేతలకు తేడా ఉంటుందని ఇది తేటతెల్లం చేస్తుందని అన్నారు. ఇతర పార్టీల నేతలు బీజేపీలో చేరితే వారిపై సీబీఐ, ఈడీ కేసులు మూసివేస్తారని, వారిని మంత్రులుగా చేస్తారని అన్నారు

# ఓటర్లకు బిగ్ అలర్ట్

విశాలభారతి, హైదరాబాద్:

ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు కీలక ప్రకటన చేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఏప్రిల్ 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉద్యోగులకు సూచించారు. జీహెచ్ఎంసీ కార్యాలయం లోని పన్వార్ హాల్‌లో ఎసెన్షియల్ సర్వీసెస్ హెచ్ఓడీ లతో పోస్టల్ బ్యాలెట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వేస్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆలిండియా రేడియో, విద్యుత్ శాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర రవాణా సంస్థ, ఆహారం, పౌర సరఫరాల శాఖ, ఎస్ఎన్ఎల్, అగ్నిమాపక సేవ ఉద్యోగులు, పోల్ డే కవరేజ్ కోసం ఈసీఐ ద్వారా అధికారం పొందిన మీడియా వ్యక్తులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఉద్యోగులు ఫారం12డి నింపి సంబంధిత నోడల్ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వాటిని ఏప్రిల్ 15 లోగా సమర్పించాలన్నారు.



## దీని ప్రధాన కారణాలు ఏమిటి?

మన వాతావరణంలో సామాన్యంగా కనిపించే మైకోబాక్టీరియం లెప్రే (Mycobacterium leprae) అనే బాక్టీరియా వలన కలుగుతుంది. జీన్ మ్యుటేషన్లు (జన్యు మార్పులు) మరియు వైవిధ్యాలు (variations) లెప్రసీ సంభవించే అవకాశాన్ని పెంచుతాయి. అదేవిధంగా, రోగనిరోధక వ్యవస్థలో మార్పులు మరియు వాపు కూడా సంభావ్యత అవకాశాన్ని పెంచుతాయి. వ్యాధి సోకిన వ్యక్తికి దీర్ఘకాలం పాటు దగ్గరగా ఉండడం లేదా బ్యాక్టీరియా ఉన్న నాసికా బిందులతో (nasal droplets, ముక్కు నుండి కారిన శ్లేష్మ బిందువులు) కలుషితమైన గాలి పీల్చుకోవడం వలన ఈ వ్యాధి వ్యాపిస్తుంది.

# కుష్ఠురోగం (లెప్రసీ) అంటే ఏమిటి?

**విశాలభారతి:**

కుష్ఠురోగం (లెప్రసీ) లేదా హాన్సెన్స్ వ్యాధి మైకోబాక్టీరియం లెప్రే (Mycobacterium leprae) అనే బాక్టీరియా వలన సంభవించే చర్మ మరియు నరాల సంక్రమణ/అంటువ్యాధి. ఈ సమస్య చర్మం, శ్లేష్మ పొరలు (mucous membranes), పెరిఫెరల్ నరములు, కళ్ళు మరియు శ్వాస వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (WHO) ప్రకారం , కుష్ఠు వ్యాధికి గురైన వ్యక్తికి దగ్గరిగా ఉండడం వలన ఈ వ్యాధి సంభవిస్తుందన్న ఉన్న నమ్మకంతో పాటుగా, శ్వాసకోశ మార్గం ద్వారా మరియు కీటకాలు ద్వారా కూడా కుష్ఠు వ్యాధి సంక్రమిస్తుంది.



### చర్మ స్మియర్ల (skin smear) ఆధారంగా ఈ సమస్య వర్గీకరించబడింది:

- పాసిబాసిల్లరీ లెప్రసీ (PB, Paucibacillary leprosy) నెగటివ్ స్మియర్లు
- మల్టిబాసిల్లరీ లెప్రసీ (MB, Multibacillary leprosy) పాజిటివ్ స్మియర్లు

### దాని ప్రధాన సంకేతాలు మరియు లక్షణాలు ఏమిటి?

- ఈ సమస్య పైకి కనిపించే లక్షణాలను కలిగి ఉంటుంది, తద్వారా సులభంగా గుర్తించడానికి వీలుపడుతుంది:
- చర్మం మీద కందిన/రంగు మారిన మచ్చలు, సాధారణంగా ఫ్లాట్ గా ఉంటాయి
- చుట్టుప్రక్కల ప్రాంతాల కంటే తేలికగా ఉండే తిమ్మిరితో కూడిన మరియు క్షీణించిన/వాడి పోయిన గాయాలు
- చర్మంపై బొడిపెలు
- పొడి బారిన మరియు గట్టిబడిన చర్మం
- అరికాళ్ళలో పుండ్లు
- ముఖం లేదా చెవులు మీద గడ్డలు
- కనురెప్ప వెంట్రుకలు మరియు కనుబొమ్మల పూర్తిగా లేదా పాక్షికంగా దబ్బతినడం

### ఇతర లక్షణాలు:

- ప్రభావిత ప్రాంతంలో చెమట పట్టకపోవడం మరియు తిమ్మిరి
- పక్షవాతం
- కండరాల బలహీనత
- ప్రత్యేకించి మోచేతులు మరియు మోకాళ్ళ చుట్టూ ఉన్న నరములలో వాపు
- ముఖ నరాల పై దీని ప్రభావం అంధత్వానికి దారితీయవచ్చు

### ఆఖరి దశల్లో, వీటికి దారి తీయవచ్చు:

- పాదములు మరియు చేతులు కుంటిగా మారుట (పనిచేయక పోవుట)
- చేతి వేళ్లు మరియు కాలి వేళ్ళు చిన్నగా అవుట
- పాదం మీద పుండ్లు తగ్గకపోవుట
- ముక్కు ఆకృతి మారిపోవుట
- చర్మం మీద మంట అనుభూతి
- బాధాకరమైన లేదా సున్నితమైన (తాకితేనే నొప్పి పుట్టే) నరములు



డా. మనోజ్ కుమార్
మెడికల్ ఆఫీసర్
9573455752

### దీనిని ఎలా నిర్ధారించాలి మరియు చికిత్స ఏమిటి?

చర్మం అసలు రంగు కంటే ముదురు లేదా లేత రంగులో ఉండే చర్మపు మచ్చల ద్వారా కుష్ఠు వ్యాధి గుర్తించబడుతుంది. మచ్చలు ఎర్రగా కూడా కనిపిస్తాయి. పరిశీలనను నిర్ధారించడానికి, వైద్యులు చర్మ లేదా నరాల జీవాణుపరీక్ష (బయాప్సీ) ను నిర్వహించవచ్చు. ఈ సమస్యను వివిధ యాంటీబయాటిక్స్ యొక్క కలయికతో చికిత్స చేయవచ్చు. యాంటీబయాటిక్ నిరోధకత (resistance) ను నివారించడానికి ఈ మల్టీ-డ్రగ్ (multi-drug) చికిత్స ముఖ్యమైనది. వీటిలో డాప్సోన్ (dapsone), క్లోఫాజైమిన్ (clofazimine) మరియు రిఫాంపసిన్ (rifampicin) ఉంటాయి. ఈ మందులకు అలెర్జీ ఉన్న సందర్భంలో, మినోసైక్లిన్ (minocycline), క్లారిత్రోమైసిన్ (clarithromycin) మరియు ఆఫ్లాక్సాసిన్ (ofloxacin) వంటివి ప్రభావవంతమైన ప్రత్యామ్నాయాలు. తిమ్మిరిని ఎదుర్కోవడానికి, పాదాలను రక్షించే మరియు సాధారణ నడకను పునరుద్ధరించడానికి సహాయపడే ప్రత్యేక బూట్లను ఎంచుకోవాలి. పైకి కనిపించే వైకల్యాలను సరిచేయడానికి మరియు స్వీయ విశ్వాసాన్ని (self-confidence) మెరుగుపరచడానికి సర్జరీ సహాయపడుతుంది. మొత్తంమీద, ఈ సమస్యను ఒక సంవత్సర కాలంలో చికిత్స చేయవచ్చు. వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. సరైన మరియు సకాల చికిత్స వ్యాధిని పూర్తిగా నయం చేయగలదు.

# పోలీసులపై క్రికెట్ అభిమానుల ఆగ్రహం

- ఉప్పల్ స్టేడియం వద్ద ఉద్రిక్తత
- గేట్ నెంబర్ 4 వద్ద- టికెట్లు ఉన్నా లోపలికి అనుమతించడం లేదంటూ ఆగ్రహం
- స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- స్టేడియం అంతా పసుపుమయం




**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

ఐపీఎల్ 17లో భాగంగా శుక్రవారం హైదరాబాద్ చెన్నై మధ్య మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియానికి అభిమానులు పోటెత్తారు. ఈ క్రమంలో స్టేడియంలోని గేట్ నెంబర్ 4 వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. టికెట్లు ఉన్నా తమను లోపలికి అనుమతించడం లేదంటూ క్రికెట్ అభిమానులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఒక్కసారిగా బారికేడ్లను తోసేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు, క్రికెట్ అభిమానులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అనంతరం పోలీసులు.. టికెట్లు ఉన్న వారందరినీ క్యూలో నిల్చోబెట్టి ఒక్కొక్కరిని లోపలికి అనుమతించారు. అనంతరం వివాదం సద్దుమణిగింది. మరోవైపు, మ్యాచ్ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం పరిసరాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చెన్నై జట్టు అభిమానులతో స్టేడియం అంతా పసుపుమయంగా మారింది.

### మెట్రో, బస్ సర్వీసులు

ఉప్పల్ లో హైదరాబాద్ చెన్నై మ్యాచ్ సందర్భంగా క్రికెట్ అభిమానులకు ఇబ్బంది లేకుండా శుక్రవారం రాత్రి గంట పాటు అదనంగా మెట్రో రైళ్లు నడిపారు. అలాగే, ప్రత్యేక ఆర్టీసీ బస్సులను సైతం నడపనున్నట్లు టీఎస్ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ వ్యాప్తంగా 24 డిపోల నుంచి మొత్తం 60 బస్సులను నడుపుతామని.. సాయంత్రం నుంచి రాత్రి 11:30 గంటల వరకూ ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. క్రికెట్ అభిమానులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### కరెంట్ కట్ తో..

ఉప్పల్‌లో మొన్న జరిగిన మ్యాచ్‌లో రికార్డుల వర్షం కురిసింది. ఐపీఎల్ హిస్టరీలోనే అత్యధిక పరుగులు రికార్డు బ్రేక్ అయింది. అతి పెద్ద జట్టు అయిన ముంబైపై హైదరాబాద్ టీం చరిత్ర తిరగరాయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అలాంటి టైంలో అదే వేదికపై చెన్నై లాంటి దిగ్గజ జట్టుతో తలపడుతుంది అంటే ఎంతో హైప్ ఉంటుంది. అయితే, కీలక మ్యాచ్ సమయంలో విద్యుత్ బకాయిలు ఉన్నాయని చెప్పి మ్యాచ్‌కు 24 గంటల ముందు ఉప్పల్ స్టేడియానికి కరెంట్ సరఫరా నిలిపేయడం పెను సంచలనంగా మారింది. అసలు ఏం జరుగుతోందో అన్న చర్చ నడిచింది. అయితే దీనికి విద్యుత్ శాఖ ఓ కారణం చెబుతుంటే... హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాత్రం వేరే కారణం చెప్పింది. ఉప్పల్ స్టేడియం నిర్వాహకులు కొన్ని నెలల నుంచి విద్యుత్ బకాయిలు చెల్లించడం లేదని.. చాలా సార్లు నోటీసులు పంపించినా స్పందించలేదని విద్యుత్ అధికారులు తెలిపారు. అయితే, తమకు టికెట్లు కావాలని విద్యుత్ అధికారులు అడిగారని.. అవి ఇవ్వకపోవడంతోనే ఇలా చేశారని స్టేడియం నిర్వాహకులు ఆరోపించారు. చివరకు హెచ్ సీఏ ఉన్నతాధికారుల జోక్యంతో సమస్య పరిష్కారమైంది. విద్యుత్ అధికారులతో మాట్లాడి.. స్టేడియానికి సరఫరాను పునరుద్ధరించారు.



# విద్యార్థినులతో కేటీఆర్ ముచ్చట్లు

- ఫ్రూట్ జ్యూస్ షాప్‌లో జ్యూస్ తాగిన కేటీఆర్
- ట్విట్టర్ లో ఫోటోలు షేర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో బిజీగా గడుపుతున్నారు. క్షణం తీరిక లేకుండా మొత్తం సమయాన్ని ప్రచారానికి వినియోగిస్తున్నారు. మరోవైపు ఎండలు మండిపోతున్నాయి. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ఎండల్లోనే ఆయన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తన ప్రచారం సందర్భంగా ఎండ వేడిమికి కాస్త విరామం తీసుకుని కొంత సమయాన్ని స్కూలు విద్యార్థినులతో కేటీఆర్ గడిపారు. ఓ ఫ్రూట్ జ్యూస్ షాపులో వారితో కలిసి పండ్ల రసాన్ని తాగారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.








# ఆకట్టుకునే ఏడు వారాల కలెక్షన్స్

## 7వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించిన కలశా జ్యువెలర్స్

**విశాలభారతి, హైదరాబాద్ :**

మగువల మనసుకు నచ్చే బంగారు ఆభరణాలను అందమైన డిజైన్లతో ఆకట్టుకుని ఆఫర్లతో మరోసారి కలశా జ్యువెలర్స్ కస్టమర్ ముందుకు వచ్చింది. ఏడవ వార్షికోత్సవం సందర్భంగా మహిళలకు ఎంతగానో నచ్చే ఏడువారాల నగలతో ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 10 లోని కలశా షో రూమ్ లో వార్షికోత్సవ ఆఫర్లను ఆవిష్కరించారు. సీనియర్ నటి అరుణ ముచ్చర్ల పాల్గొని యానివర్సరీ వేడుకలను మరింత ఆకర్షణీయంగా మార్చారు. ఈ సందర్భంగా కలశా జ్యువెలర్స్ డైరెక్టర్ అభిషేక్ చందు మాట్లాడుతూ నాణ్యమైన బంగారు ఆభరణాలను వినియోగదారులకు అందించడమే ఎంత సంతోషం ఇస్తుందన్నారు. ఏడవ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా మహిళలకు ఎంతో ఇష్టమైన ఏడువారాల నగలను ఆధునిక జీవనశైలి కనుగుణంగా డిజైన్లలో అందిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఏప్రిల్ 24 వరకు ఉండే వార్షికోత్సవ ఆఫర్లలో కొనుగోలు చేసే వారికి మరింత లబ్ధి చేకూర్చే విధంగా బంగారం వెండి వజ్రాల నగలను ఎలాంటి తరుగు, తయారీ చార్జీలు లేకుండానే అందిస్తామన్నారు. స్వర్ణకలశం స్కీం లో భాగంగా తొలి ఇన్స్టాల్మెంట్ పై 50 శాతం తగ్గిస్తున్నామని తెలిపారు. ఐదు లక్షలు పైబడి చేసిన అమ్మకాలపై ఉచిత షిప్పింగ్ సదుపాయం కల్పిస్తున్నామని వివరించారు. భారతీయ సంస్కృతి లో భాగమైన ఏడువారాల నగలను ప్రత్యేక డిజైన్లతో వినూత్నమైన కలెక్షన్లతో తీర్చిదిద్దామని, వీటికి జ్యోతిష్య ఆస్ట్రాలజీ పరంగాను ఎన్నో విశేషాలు ఉన్నాయన్నారు.





## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల, విశాలభారతి:** గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలు బి. మధు, డిసిసిబి వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి లో శుక్రవారం ఏసీరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏసీరెడ్డి కృపాకర్ రెడ్డిల జ్ఞాపకార్థం చెన్నైకి చెందిన శంకర నేత్రాలయ కంటి వైద్యశాల అమెరికా తెలుగు అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి శుక్ల శస్త్ర చికిత్స వైద్య శిభిరం ను ప్రారంభించారు. శ్రీరామ్ రెడ్డి కృపాకర్ రెడ్డిల చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కంటి సమస్యలు వస్తే ఆసుపత్రి కి వెళ్లేందుకు ఆలస్యం చేస్తారని ఆలా చేయొద్దన్నారు. కండ్లులేనిదే మనం ఏమి చేయలేమని కండ్ల సమస్యను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. గుండ్రాంపల్లి లో ఏర్పాటు చేసిన వైద్య శిభిరం అత్యాధునిక పరికరాలతో కూడిన పరికరాలచే కంటి పరీక్ష లు చేస్తారని, కంటి శుక్లాల సమస్య ఉన్నట్లయితే శస్త్ర చికిత్స ను ఉచితంగా చేస్తారన్నారు. ప్రతి ఒక్కరు వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని 1 అన్నారు. డాక్టర్ అరులకుమార్ మాట్లాడుతూ తాము నిర్వహించే వైద్య శిభిరం లో స్థానికుల వద్ద ఒక్క పైసా కూడా తీసుకోకుండా వేల కంటి శస్త్రచికిత్సలను చేశామని 100శాంతం విజయవంతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా తెలుగు అసోసియేషన్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, అనిల్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, అనిల్ రెడ్డి, కిరణ్ రెడ్డి, శ్రీధర్, వైద్యులు శంకర్, అభిదత్, అభిశిక్త తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి:** మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ లు కేక్ కట్ చేసి సర్వోత్తమ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. తండ్రి బాటలో పయనిస్తూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బైరు శైలేందర్, ఎలిమినేటి అభినయ్, చింతమల్ల రమేష్, వీరన్న నాయక్, గడ్డం వెంకన్న, చెంచల శ్రీనివాస్, రహీం, రావుల రాంబాబు, కుందమళ్ల శేఖర్, గందూరి రమేష్ , ఆలేటి మాణిక్యం, గాజుల రాంబాయమ్మ, నరేందర్ నాయుడు, సాయినేత తదితరులు పాల్గొన్నారు.



## ఎండలకు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి :** ఉష్ణోగ్రతలు నానాటికి పెరుగుతుండడం, ఎండకు తోడు వడగాలులు సైతం వీస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్ నందు జిల్లా ఆదనపు కలేక్టర్ బిస్ లత, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి వడదెబ్బ పై పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ప్రజలు ఎండ నుంచి రక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఉష్ణోగ్రత పెరుగుతున్న దృశ్యా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వడదెబ్బ బారిన పడితే 108కు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణ అక్కడకు చేరుకుంటారని చికిత్స అందిస్తారని, దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్తారని తెలిపారు. ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ ఏ.ఎన్.ఎంలతో కూడిన టీం ఏర్పాటు చేశామని వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఖద్దరు దుస్తులు ధరించి , బయటకు వెళ్ళినప్పుడు గొడుగు చలవ కళ్లద్దాలు ధరిస్తే మంచిదని ఎండ వేడిమి కి శరీరంలో నీరు ఆవిరి కానందున దాహం వేసినా వేయకున్నా తరచుగా మంచినీళ్లు తీసుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, మద్యం కాఫీ టీలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ శంకర్, డిఎం శర్మ ,ఎఓ సుదర్శన్ రేడ్డి, యస్సి వేల్పర్ ఆదికారిణి లత, డిపిఆర్ఓ రమేష్ కుమార్,డి ఎస్ వో మోహన్ బాబు, డిఎఫ్ వో రూపేందర్ సింగ్,సిపివో ధున్నా శ్యామ్ ,వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా జగ్జీవన్ రామ్ జయంతి

- జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాద్, విశాలభారతి**: పట్టణం మదర్ థెరిస్సా సెంటర్లోని భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కార్యక్రమానికి విచ్చేసి, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, (రెవెన్యూ) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ లతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలను వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ బాలరాజు, డీఈఓ రామారావు, ట్రైబల్ వెల్ఫేస్ ఆఫీసర్



ఎర్రన్న, గ్రౌండ్ వాటర్ ఏడి సురేష్, మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రామకృష్ణ, ఉప వైద్యాధికారి డాక్టర్ అంబరీష్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సిబ్బంది, పాల్గొన్నారు.

# 'అణగారిన వర్గాల దిక్సూచి జగ్జీవన్ రామ్'

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** అట్టడుగువర్గాల అభ్యున్నతి, పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉప ప్రదానిగా దేశానికి జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు మరువలేనివన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించారని కొనియాడారు. రాజకీయ, సామాజిక విప్లవయోధుడిని ప్రజాసేవకే తన జీవితమును అంకితం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.




**'యంజాల్ చౌరస్తాలో...'**

దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాలను వాడవాడలా ఘనంగా జరుపుకొన్నారు. తుర్కయంజాల్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మున్సిపల్ అధ్యక్షులు నక్క జంగయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. పేదల హక్కుల కోసం పోరాడిన మహనీయుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్దన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, జె.విక్రమ్, గడ్డ ప్రకాశ్, పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొన్నారు.

**'మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకెళ్తాం'**

పేదల కోసం జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు జగ్జీవన్‌రామ్ అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్దన్ అన్నారు. హయత్‌నగర్ మండలంలో ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెనిగె విష్ణువర్దన్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పనిచేసిన ఘనత జగ్జీవన్‌రామ్‌ది అని అన్నారు. దేశ ఉప ప్రధానిగా పేదల కోసమే పనిచేసిన గొప్ప వ్యక్తి ఆయన అని కినాడారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, కడారి పెంటయ్య, సుక్క వెంకటేష్, దళిత సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- విద్యతోనే జీవితానికి వెలుగు అని చాటి చెప్పిన మహానేత
- కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, విశాలభారతి**: సామాజిక న్యాయమే ఊపిరిగా అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో మహోన్నతమైన సేవలందించిన సంస్కరణల యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం సూర్యాపేట కోత్త బస్టాండు వద్ద అయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆదనపు కలెక్టర్ రెవెన్యూ తో కలసి పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, విశిష్ట పార్లమెంటేరియన్, దేశ తొలి కార్మిక శాఖామంత్రి



అలాగే ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో మహోన్నతమైన సేవలు అందించారని అన్నారు. కేంద్ర కార్మిక మంత్రిగా అమలు చేసిన కార్మిక చట్టాలు ఇప్పటికి అమలులో ఉన్నాయని కార్మిక సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని అలాగే ఏప్రియల్ నెలలో ముగ్గురు మహనీయులు జన్మదిన వేడుకలు జరుపుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆదనపు యస్. పి ఎం. నాగేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ అధికారిని లత, జిల్లా అధికారులు, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఉచితంగా ఐఐటీ, నీట్ శిక్షణ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

రాష్ట్రంలోని పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచితంగా ఐఐటీ, నీట్ శిక్షణ ఇవ్వనున్నట్లు మెటామైండ్ అకాడమీ చైర్మన్ మనోజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు ఉచితంగా ఆన్ లైన్ వేదికగా ఈ క్లాసులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సందేహాల నివృత్తి, ప్రతిరోజు పరీక్షలు సైతం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు 9090898928 లేదా 9090898902 నంబర్లకు సంప్రదించాలని మనోజ్ కుమార్ కోరారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మధు యాస్కీ గౌడ్

**ఎల్బీనగర్ విశాలభారతి:** ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జి మధు యాస్కీగౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం సుష్మ రైతు బజార్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యాలయాన్ని మధుయాస్కీ గౌడ్ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో తాను ప్రజలను కలిసి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. తాను అందుబాటులో లేని పక్షంలో తమ సిబ్బంది కార్యాలయంలో ఉండి ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి పనిచేస్తారన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం ఖాయమన్నారు. భారత్ మారుతుంది.కాంగ్రెస్ నే కోరుతుంది అని మధుయాష్కి గౌడ్ వ్యాఖ్యానించారు. తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిగా జనం హాజరుకానున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేతుల మీదుగా విడుదల చేస్తున్న జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టో పార్లమెంట్ ఎన్నికలను మలుపు తిప్పనుందన్నారు. సామాన్యుల ఆకాంక్షలకు అనుగుణంగా మేనిఫెస్టోను రూపొందించినట్టు మధు యాస్కి గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో చంపాపేట్ మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, సుజాత నాయక్, దిండి శశిధర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, నల్ల రఘుమారెడ్డి,షాలిని,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన కూన శ్రీశైలం గౌడ్

- కుత్బుల్లాపూర్ లో బలమైన గౌడ సామాజిక వర్గ నేత
- సీఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో చేరిక
- హైదరాబాద్ లో పట్టు సాధించే దిశగా కాంగ్రెస్ చేరికలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీజేపీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఇంటికి వెళ్లిన కూన శ్రీశైలం గౌడ్, అక్కడి నుంచి సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కూన శ్రీశైలం గౌడ్ హస్తం పార్టీలో చేరారు. దీపాదాస్ మున్షీ, రేవంత్ రెడ్డిలు కూన శ్రీశైలం గౌడ్‌కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అంతకు ముందు చాలా రోజులుగా కూనతో కాంగ్రెస్ నేతలు సంప్రదింపులు జరుపుతూ వచ్చారు. హైదరాబాద్ నగరంలో బలహీనంగా ఉన్న పార్టీని బలోపేతం చేసే వ్యూహంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం ముందుకు వెళుతోంది. అందులో భాగంగానే సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో బలమైన గౌడ సామాజిక వర్గానికి చెందిన కూన శ్రీశైలం గౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని సునాయాసంగా కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోడానికి అవకావం ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సీఎం ఆదేశాల మేరకు గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కూనను కలిసి సంప్రదింపులు జరిపారు.

# రాహుల్ జీ ఎన్నిసార్లు మోసం చేస్తారు?

- ఆరుగ్యారెంటీలు అమలు చేశారా?
- మేనిఫెస్టోలతో మోసం చేయడమే మీ పనా?
- అరచేతిలో స్వర్గం చూపిస్తారా?
- కాంగ్రెస్ మోసం ఎన్నోసార్లు రుజువైంది

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మేనిఫెస్టోల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని, తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైరయ్యారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి శుక్రవారం (ఏప్రిల్ 5) ఒక బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ మోసాలు ఇప్పటికే అనేకసార్లు అనుభవపూర్వకంగా రుజువైనందున, మళ్లీ మేనిఫెస్టోల పేరుతో ప్రజలను మోసం చేయవద్దని సూచిస్తున్నామని లేఖలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని, వారికే ఎంపీ టికెట్ కూడా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మారిన వెంటనే పదవి పోయేలా చట్టం తీసుకొస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం హాస్యాస్పదమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి అరచేతిలో స్వర్గం చూపిస్తూ హామీలివ్వడం తర్వాత చేతులు ఎత్తేయడం మీకు అలవాటేనని లేఖలో హరీశ్‌రావు చురకంటించారు. 'కాంగ్రెస్ మోసం చరిత్రలో ఎన్నోసార్లు రుజువయింది. మీ నాయకత్వంలోనే 2004, 2009 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. రెండు సందర్భాల్లోనూ అటు కేంద్రంలో ఇటు ఆంధ్రప్రదేశ్‌లో మీరే అధికారంలోకి వచ్చారు. ఇచ్చిన అన్ని హామీలన్నింటిని విస్మరించారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడానికి మళ్లీ మీరు తెలంగాణలో పర్యటిస్తున్నారు. అసలు మీ మేనిఫెస్టోలకు ఏమైనా విలువ ఉన్నదా ? ఒక్కదానినైనా అమలు చేశారా ? అలాంటి వారికి మేనిఫెస్టోలు ఎందుకు? ఈసారి మీ మేనిఫెస్టోలో చెప్పిన మాటలకు చేతలకు ఏమాత్రం పొంతనలేదని విషయం ఇప్పటికే రుజువైంది. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మీరు చెప్పలేదు. హామీలు ప్రకటించడమే తప్ప వాటిని అమలు చేసే విషయంలో ఏమాత్రం శ్రద్ధ లేని మీకు, మళ్ళీ కొత్త హామీలను ఇచ్చే నైతిక హక్కు లేదు. తెలంగాణ ప్రజలను మళ్లీమళ్లీ మోసం చేయాలనుకునే మీ ఎత్తుగడలు ఇక ముందు సాగబోవు అనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నా' అని లేఖలో హరీశ్‌రావు తెలిపారు.





# గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

- మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు

**మణుగూరు, విశాలభారతి :** జీవిత పర్యంతం దేశ సేవకే అంకితమై నవభారత నిర్మాణానికిపు నాదులు వేసిన దార్శనికుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు డిసిసిబి మాజీ డైరెక్టర్ బోయల రమణయ్య అన్నారు. తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలను శుక్రవారం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక బాపూజీనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తిరుమల రావు బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాను భావుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీ యమన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమన్నారు. ఆలోచనల్లోని పరిపక్వత, మాటల్లోని సూటిధనం, నిర్ణయాల్లో లోతైన అవగాహన, కష్టాల్లో కృంగిపోక మొక్కవోని ధైర్యం ఆయన సొంతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో లాయర్ ఇందు నూరి అశోక్ కుమార్, వేంపల్లి సతీష్, కే . సత్తిబాబు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రూ.35 లక్షలు వసూల్

- చెరువు సొసైటీలో అర్హులైన వారికి సభ్యత్వం ఇవ్వాలి
- ఇంటింటికి అక్రమంగా డబ్బులు వసూలు
- బయ్యారం జగ్నాతండా గ్రామస్తులు



**బయ్యారం, విశాలభారతి:** మండలం వెంకట్రాపురం గ్రామ పరిధిలో జగ్నాతండా గ్రామ శివారులో ఉన్న రుక్కమ్మ కుంట అలియాస్ పాముకుంట చెరువును కొంతమంది జగ్నతండా గ్రామ పెద్దలు, ఉద్యోగస్తుల కుటుంబ పెద్దలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు వారి పేరు మీద చాపల చెరువు సొసైటీని ఏర్పాటు చేసుకుందామని ఒక దురుద్దేశంతో చిన్న పెద్ద, బీద బిక్కి అనే తేడా లేకుండా ప్రతి ఇంటికి ఒక వెయ్యి రూపాయల చొప్పున వసూళ్లు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాదు చెరువు సొసైటీ ఏర్పాటు చేయాలంటే కనీసం ముప్పై నుండి నలభై ఎకరాలు భూమి విస్తరణం గల చెరువు ఉండాలని ప్రస్తుతం రుక్కమ్మకుంట చెరువు సర్వేనెంబర్ 1396 లో 9 ఎకరాల 10 గుంటలు మాత్రమే ఉందని ఆ చెరువు పరిధితో సొసైటీ ఏర్పాటు చేయడం కుదరదని భావించినా ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ జగ్నాతండా గ్రామ పెద్దలతో కుమ్మక్కై అక్షరాల లక్ష ముప్పై ఐదు వేల రూపాయలు తీసుకోని తొమ్మిది ఎకరాల పది గుంటలున్న రుక్కమ్మ కుంట చెరువును 30 ఎకరాలు ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించి మత్స్యశాఖ జిల్లా అధికారులకు పంపించారని గ్రామస్తులు తెలియజేశారు. అంతేకాదు ఏ ఈ శ్రీకాంత్ రుక్కమ్మ చెరువు కుంట పై పంపించిన తప్పుడు పత్రాలను ఆసరాగా చేసుకొని కొంతమంది డబ్బున్న గ్రామ పెద్దలు, ప్రభుత్వ ఉద్యోగస్తుల కుటుంబాలకు చెందిన పెద్దలు కేవలం పదిహేను మందితోనే సొసైటీ ఏర్పాటు చేసుకున్నారని, చేపల చెరువులపై ఆధారపడి చేపల అమ్ముకుంటూ జీవనం చేసుకునే వారికి సభ్యత్వం ఇవ్వకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాదు ఇలా అయితే వెయ్యి రూపాయలు ఎందుకు వసూలు చేశారని..? ఇదేం పద్ధతిని గ్రామస్తులు ప్రశ్నించినగా మీకు చెప్పాల్సిన అవసరం లేదని, మా పేరు మీదనే చేపల చెరువు చేయించుకుంటామని, నాకు నచ్చితే మీకు చేపలు ఇస్తామని, లేకపోతే లేదని మీ దిక్కున చోట చెప్పుకొండని గ్రామస్తులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు.



# బాధిత కుటుంబానికి అండగా శ్రీకాంత్ గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పెరిక కోటేష్ భార్య పెరిక లలిత ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త సామాజిక సేవకులు బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు నక్షత్ర గార్డెన్స్ అధినేత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ బాధిత కుటుంబానికి రూ. 5000 వేలు ఆర్థిక సహాయం అందిజేశారు

# ఎస్సై పై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు

- విలేఖరి పై లాఠీచార్జి
- చేతులు విరగొట్టి, అక్రమ కేసులు
- లాకప్ లో వేసి, చిత్రహింసలు





**నర్సింహులపేట, విశాలభారతి:** ఎస్సై గంద్రతి సతీష్ అకారణంగా విలేకరి అయిన మేకరబోయిన నాగేశ్వర్, అతని తమ్ముడు బ్రహ్మేష్ ను చితకబాదిన సంఘటన పై గురువారం తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు అయింది. నర్సింహులపేట ఎస్సైగా పనిచేస్తున్న గంద్రాతి సతీష్ గత నెల 15వ తేదీన రాత్రి 10:30 నుండి 1 గంట సమయం వరకు నర్సింహులపేట పత్రిక విలేఖరిగా పనిచేస్తున్న మేకరబోయిన నాగేశ్వర్, అతని తమ్ముడు బ్రహ్మేష్ ను ఎస్ఐ సతీష్ అకారణంగా కొట్టి గాయపరిచాడు. నర్సింహులపేట నుండి పడమటిగూడెం వెళ్లే రోడ్డు వద్ద నర్సింహులపేట నర్సరీ వద్ద తీవ్రంగా కొట్టడంతో పాటు పోలీస్ స్టేషన్ లాక్ అప్ లో వేసి, మళ్లీ తీవ్రంగా కొట్టి చేతులు విరగొట్టి, వారిపై అక్రమ కేసులు పెట్టినందున, బాధితులు ఈ నెల 4 న తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రిట్ పిటిషన్ (డబ్ల్యూ. పి. నెం.) 9028/2024 ప్రకారం చట్ట విరుద్ధంగా అదుపులోకి తీసుకొని లాక్ అప్ లో వేసి, చితకబాది ఇరువురిని గాయపరిచిన ఎస్ఐ సతీష్ పై పోలీస్ అధికారులకు తెలపకుండా పోలీస్ లాకప్ లో వేసి, చిత్రహింసలకు గురి చేసినట్లు బాధితులు తెలిపారు. జిల్లా, డివిజనల్ స్థాయి పోలీస్ అధికారులు స్పందించకపోవడంతో ఈ మేరకు హైకోర్టు రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, డీజీపీ, ఐజిపి, డిఐజి, ఎస్పీ, ఎస్ఐ గంద్రతి సతీష్ కు నోటీసులు జారీ చేసింది. ఈనెల 25వ తేదీన ఆయా పోలీస్ అధికారులు పూర్తి నివేదికతో హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది.



# సిబ్బందిని ఘనంగా సత్కరించిన ఎస్పీ

**భద్రాద్రి, విశాలభారతి :** జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ వివిధ సంఘటనలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయం లో ఘనంగా సత్కరించారు. ఇటీవల కాలంలో ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తికి సి పి ఆర్ చేసి అతని ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ నాగరాజును,మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాయిగూడెం వద్ద గల గోదావరి నదిలో హోలీ రోజున ఈతకు వెళ్లి సుడిగుండంలో చిక్కుకున్న ఇద్దరు వ్యక్తులను కాపాడిన కానిస్టేబుళ్ళు సత్యనారాయణ,వినయ్ లను మరియు డయల్ 100 ఫోన్ రాగానే తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడుతున్న వ్యక్తిని కాపాడి సి.పి ఆర్ ద్వారా అతని ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ వీరా మరియు హోంగార్డు కృష్ణలను శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ నిత్యం విధులు నిర్వర్తించడమే కాకుండా ప్రజల ప్రాణాలను స్వయంగా కాపాడటంలో సమయస్ఫూర్తిని,ధైర్య సాహసాలను ప్రదర్శించి ప్రాణాలను కాపాడడం గొప్ప విషయమని అన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరికీ గతంలో సి.పి.ఆర్ మరియు ప్రధమ చికిత్సలపై అందించిన శిక్షణ మూలంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలను కాపాడటం సులువవుతుందని తెలియజేసారు.తోటి వారు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వారిని మనమే కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ ప్రాథమిక జ్ఞానాన్ని కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఇల్లందు సీఐ కరుణాకర్,మణుగూరు సీఐ సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సవాల్లో పాల్గొన్న పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** రామచంద్రపురం గ్రామంలో ఈరోజు దుర్గమ్మ పండుగ ఉత్సవాలు జరగగా ఆ ఉత్సవాల్లో పాల్గొని దుర్గామాతను దర్శించుకున్న దేవరుప్పుల పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారి వెంట రెడ్డి రాజుల రమేష్,పారుపల్లి శ్రీనివాస్, దావేరా అనిల్, మాసంపల్లి మహేందర్,గోపు సుధాకర్ రెడ్డి, బిసు అజయ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు చెన్నూరి రాంబాబు, దేవరుప్పుల గ్రామ ఉపాధ్యక్షుడు నడిదే చల్మారెడ్డి, రారేగాని కుమార్, వరికల కోటేశ్వరరావు,మెరుగు రమేష్, పేరువారి వీరస్వామి,దొనికల వీరస్వామి, ధోనికల కుమార్, కైరిక ఆంజనేయులు,ఒర్రె ఉపేందర్, తోటకూరి రమేష్, రుద్రోజు చారి,గోడిశాల శ్రీనివాస్, పతేపురం శేఖర్,ఉప్పుల ప్రకాష్, కారుపోతుల యాకస్వామి తదితరులున్నారు.



# తహశీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి

**దేవరుప్పుల, విశాలభారతి:** తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ హుస్సేన్ ఆదేశాల మేరకు ఆర్ఐ రాజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజు మాట్లాడుతూ దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు కృషి చేసిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన జీవితాన్ని జనం కోసమే సంపూర్ణంగా అంకితం చేసిన మహనీయుడి జయంతి ప్రతి ఒక్కరు పండగల చేసుకోవాలి మంచి పనులు చేసిన నాయకుడిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు.



# ఘనంగా వాలీబాల్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం

**తొర్రూరు, విశాలభారతి:** ఎంప్లాయీస్ వాలీబాల్ అసోసియేషన్ తొర్రూరు యొక్క ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అధ్యక్షులు గొడిశాల నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. మొదటగా అసోసియేషన్ నూతన సభ్యులకు నూతన యూనిఫాం టీ షర్టులు తొర్రూరు మండల నోడల్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య మరియు సలహాదారుల చేతులమీదుగా అందజేయడం జరిగింది. మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు సుమారు 65 మంది కలిసి అసోసియేషన్ గా ఏర్పడి నందుకు సభ్యులను అభినందించారు.వేడుకలో బాగంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించుకుని గెలుపొందిన వారికి ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ కమిటీ చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ప్రథమ బహుమతి నరేష్ టీం, ద్వితీయ బహుమతి గంపల నవీన్ టీం గెలుచుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్, ప్రధాన కార్యదర్శి దేవులపెల్లి శంకర్, కోశాధికారి తుమ్మల ఫణీంద్ర, సలహాదారులు అప్పిడి వెంకట్ రెడ్డి, జోగి వెంకన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పోరిక బలరాం నాయక్ గెలిస్తేనే అభివృద్ధి

**భద్రాచలం, విశాలభారతి:** మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ భద్రాచల పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నటువంటి ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజల మన్నలను పొందాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజల మనిషి మాజీ, మాజీ కేంద్ర మంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ ని అర్థిక మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా కేంద్రం నుంచి కూడా అభివృద్ధిని తీసుకొని వచ్చి నియోజకవర్గాన్ని సర్వానా సుందరంగా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఆయన ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము,అన్నెం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వసంతాల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**నార్కట్ పల్లి, విశాలభారతి:** డా. జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్లారెడ్డి గూడెం పిఎసీస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ తరుణ్, ఎ ఈవో విజయలక్ష్మి, సిఇఒ వెంకటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్

**చిట్యాల, విశాలభారతి:** అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త డా.బాబూ జగ్జీవన్ రామ్ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, విగ్రహ వ్యవస్థాపక కన్వీనర్ పోకల దేవదాసులు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు కెవిపిఎస్, వివిధ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి పేదల హక్కుల కోసం నిరంతరం పని చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, యం ఆర్ పి యస్ జిల్లా నాయకులు మేడి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెమిడాల లింగస్వామి,బోడ శ్రీను, యేసు, శ్రీకాంత్, గణేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు మహేష్,బరాల యాదగిరి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన నల్లా శ్రీరాములు

**దేవరుప్పుల, విశాలభారతి:** పొట్టి గుట్ట తండాకు చెందిన లకావత్ వీరమ్మ నరసింహ కుమారుడు నితిన్ నిహారికల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లా శ్రీరాములు. వారి వెంట సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి పాండు కృష్ణ,రెడ్డి రాజుల రమేష్, మాజి యూత్ అధ్యక్షుడు బోనగిరి యకస్వామి,భానోత్ భాస్కర్,బానోత్ శ్రీను,మల్లేశ్,సుమన్,వెంకన్న మంగ్య, నరసింహ, ప్రవీణ్ , బానోత్ నరేష్,బానోత్ రవి,వెంకటేష్, మాజి ఎంపీటీసీ ఈర్య , తదితరులున్నారు.



# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**నల్లగొండ, విశాలభారతి:** బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపిఎస్ ఆదేశాల మేరకే జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అధ్వర్యంలో ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ రమేష్,ఎ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, డిసియర్బి సి.ఐ సైదులు,ఆర్.ఐ సురప్ప నాయుడు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**చిట్యాల, విశాలభారతి :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా పెద్దకాపర్తి లో ఆయన చిత్రపటాని కి పలువురు పూలమాలలు వేసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, మాజీ వార్డు సభ్యులు ఏర్పుల దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**పినపాక, విశాలభారతి :** పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పినపాక మండలం పర్యటన లో భాగంగా పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. పొట్లపల్లి గ్రామానికి చెందిన చర్ప నర్సింహా రత్నం కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు స్కిడ్ అవ్వడం వలన రెండు కాళ్లు విరిగిపోవడంతో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు .అదే గ్రామానికి చెందిన బడే సంతోష్ కొద్దిరోజులక్రితం ప్రమాదవశాత్తు పాము కాటు బారిన పడి చికిత్స పొందుతుండగా వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. అనంతరం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మీకు, మీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పొట్లపల్లి మాజీ సర్పంచ్ కళ్యాణి, కాంగ్రెస్ యువజన నాయకులు కొరస ఆనంద్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి:** ఎండ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రామాలయం వద్ద డిసిసి వైస్ ప్రెసిడెంట్ కుంట్ల వెంకట నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దండి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడైన సర్వోత్తమ్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# మహనీయుల బాటలో పయనిద్దాం

- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, విశాలభారతి:** స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్ వహించగా, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో డాక్టర్ బాబుజి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు గారు పాల్గొని ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉదేశించి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ లు ఇద్దరు మనకు రెండు కళ్ళ లాంటి వారిని రాజ్యాంగం ద్వారా మనకు రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు ఐక్యమత్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఐక్యంగా కలిసి పోరాటం చేయాలని అన్నారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు ఈటే రాజేశ్వరరావు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోట దేవదానం, జిఎస్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పీఠం ఎవరికో

- నేడే చైర్మన్, వైస్ చైర్మన్ కొత్త సభ్యుల ఎన్నిక
- ఉదయం 11 గంటలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఎన్నిక సమావేశం




**వనపర్తి, విశాల భారతి :** గడిచిన మూడు నెలల కాలం నుంచి వనపర్తి మున్సిపల్ లో ముసలం రాజుకుంది. చాలా రోజులు కొత్తగా చైర్మన్ , వైస్ చైర్మన్ పదవులను ఎన్నుకోవాలని తారాసపడుతూ నాటకియా రాజకీయాలు చేస్తున్నవారికి నేటితో లైన్ క్లియర్ అవ్వనుంది. నేడు ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ( ఆర్డీవో) ఆధ్వర్యంలో ఎన్నిక జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో పాల్గొనే కోరం సభ్యులందరూ కొత్తగా ఎన్నుకునే చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరని ప్రతిపాదన ముందు పెడితే బలపరీక్ష లో నెగ్గి మున్సిపాలిటీ పీఠం కైవసం చేసుకోబోతున్నారు.

**నాటకీయ పరిణామాలు చోటు:**
వనపర్తి మున్సిపాలిటీగా 1984లో ఏర్పడింది. నాటి నుంచి 2023 వరకు అవిశ్వాసంగాన్ని, చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు వైదొరికి కొత్తగా ఎన్నుకున్న దాఖలలో లేకపోయాయి. ప్రస్తుతం 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అసమ్మతి సెగలు రజుకున్నాయి. డిసెంబర్ నుంచి మొదలైన నాటకియా రాజకీయాలు ఫిబ్రవరి నెలలో 27న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ టిఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసానికి పెట్టాలని నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. గత నెల 19 న చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు వ్యక్తిగత కారణాలు, బీఆర్ఎస్ అధిష్టానం మేరకు రాజీనామాలు చేయడం జరిగింది.

**కలిసొచ్చిన క్యాంపు రాజకీయాలు:**
గడిచిన స్థానిక సంస్థ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ చెందిన కౌన్సిలర్లను, జెడ్పిటిసిలను, ఎంపీటీసీలలో వనపర్తి టు గోవా అంటూ చెక్కర్లు తిరిగి నేరుగా ఎన్నికల సమయానికి వచ్చి ఓటేసి తీరు మనం చూశాం. స్థానిక సంస్థ ఉప ఎన్నికల్లో చాలావరకు క్రాస్ ఓటింగ్ జరిగిందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 24 మంది కౌన్సిలర్లు క్యాంపులో ఉన్నట్లు నేడు జరిగే ఎన్నికల సమావేశంలో కోరం సభ్యులు 17 మంది హాజరవుతే ఎన్నిక నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నిక సాఫీగా జరుగుతుంది. క్యాంపుకు వెళ్లిన వారందరూ బలనిరూపణ లో పాల్గొనేందుకు నేరుగా వచ్చే ఛాన్స్ ఉందని చర్చ మొదలైంది. నేడు జరిగే బలపరీక్షలో చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా పట్టం కడతారన్నదానిపై పుర ప్రజల్లో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

నేడు జరిగే బలపరీక్షలో నిరూపణ చేసుకునేది ఎవరో...? రాజకీయ చదరంగంలో అధికారం ఎక్కడ ఉంటే అక్కడే నాయకులు తీర్థాలు పుచ్చుకోవడం పరపటి గా మారింది. వనపర్తి మున్సిపాలిటీలో జరుగుతున్న రాజకీయాల నాటకియా పరిమాణాలు నడుస్తోంది.



# జగ్జీవన్ రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**సిరికొండ, విశాల భారతి:** సిరికొండ మండలం గాడ్కోల్ గ్రామంలో బాబు జగ్జీవన్ 116 జయంతి వేడుకను నవ యువ యూత్, దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ కు పూలమాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా నవ యువ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దళితుల పట్ల న్యాయం చేయడానికి జన్మించాడని, ఆనాటి కాలంలో బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర ఉద్యమకారుడు, రాజకీయవేత్త, ఎమ్మెల్యే,ఎంపిగా మన భారతదేశంలో ఉన్నటువంటి రాజకీయ అనుభవం ఆయనని తొలి ఉప ప్రధాని చేసిందని, బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రతి సంవత్సరం పండుగలాగా జరుపుకుంటామని అన్నారు. జగ్జీవన్ రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం పెద్దలు కట్ట బాలయ్య, సంద్ర మధు, కట్ట తిరుపతి, నవ యువ యూత్ సభ్యులు సంద్ర శంకర్, కట్ట వెంకటేష్, కట్ట నానేందర్, సిరికొండ ప్రవీన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు వనపర్తికి శిల్పా రెడ్డి

**వనపర్తి, విశాల భారతి:** జిల్లా కేంద్రం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించనున్న మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశానికి భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అశ్విని రాధమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కార్యవర్గ సమావేశానికి మొదటిసారిగా వనపర్తి జిల్లా కేంద్రానికి శిల్పా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, ఈ కార్యవర్గ సమావేశానికి బూత్ కమిటీ , మండల, జిల్లా, రాష్ట్ర పార్టీ మోర్చాల బాధ్యులు తప్పనిసరిగా కార్యవర్గ సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి



బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొననున్నారని పేర్కొన్నారు.



# రైతులకు తక్షణమే రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ

**వనపర్తి, విశాల భారతి:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ఆదేశం మేరకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సూచనతో రైతు సత్యాగ్రహ దీక్షలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ధర్నా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండ గడుతున్న వనపర్తి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి , బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ , వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ మోర్చాల నాయకులు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన ఇప్పటివరకు రైతులకు సాగునీరు లేక పంట నష్టపోయిందని,తక్షణమే రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా రూపాయలు రూ.500 ఇవ్వాలని రైతు భరోసాతో ప్రతి రైతుకు రూపాయలు రూ.15000 ఇవ్వాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో రెవెన్యూ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.



# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**వనపర్తి, విశాల భారతి:** స్వాతంత్ర్య ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించడంతో పాటు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐడీఓసీ ఆవరణలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల సందర్భంగా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం నగేష్ తో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీడీడ బ్ల్యూవో నుషిత, ఏవో భాను ప్రకాష్, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, జిల్లా అధికారులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# పద్మావతి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**మందమర్రి టౌన్, విశాల భారతి:** తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన ఓజ్జ హార్దిక్(7), కార్తీక్(5) చిన్నారులకు పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, 25కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది రంజిత్ గౌడ్ మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ సమీపంలో నివాసం ఉండే ఓజ్జా భూమక్క ఇటీవల మరణించగా గతంలోనే ఆమె భర్త మరణించడంతో చిన్నవయస్సులోనే వారి ఇరువురు పిల్లలు తల్లిదండ్రులు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన వారి కుమారులైన హార్దిక్, కార్తీక్ లకు దాతల సహకారంతో సేకరించిన సహాయాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన

- ఐడబ్ల్యూ జేయు నాయకులు

**బయ్యారం, విశాలభారతి:** ప్రజల కోసం కలం పట్టి, తన ప్రాణాలను తృనప్రాయంగా వదిలిన ధీరుడు, పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయతి పరుడు, రజాకార్ల మరియు నిజాం ల దుశ్చర్యలను ఏడ్డగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేయడం సంతోషంగా ఉందని ఐ డబ్ల్యూ జె యు ప్రతినిధులు పేర్కొన్నారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐ డబ్ల్యూ జె యు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఐ డబ్ల్యూ జె యు జిల్లా అధ్యక్షుడిగా మాలోత్ సురేష్, జిల్లా కార్యదర్శి గా పగడాల రామారావు, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై రజిలేని పోరాటానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు, ఇల్లు, అక్రిడేషన్ కార్డ్స్ సబ్సిడీతో కూడిన లోన్స్ ఇప్పించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో ఐ డబ్ల్యూ జె యు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చాపల కృష్ణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్పుల ప్రవీణ్, జిల్లా కమిటీ మెంబర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఆదర్శనీయుడు

■ ఘనంగా 116 వ జయంతి వేడుకలు

**వనపర్తి, విశాల భారతి::** బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఆదర్శప్రాయుడని, గొప్ప సంఘసంస్కర్, అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల చిన్నారెడ్డి , ఏఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పార్టీకే కాకుండా దేశంలో అంటరానితనాన్ని రూపుమాపాలని ఎన్నో ఉద్యమలు చేశారన్నారు. నిరంతరాయంగా 50 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యుడుగా ఉంటూ దేశ ప్రజల కోసం ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో:**
బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అలాంటి గొప్ప వ్యక్తి జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ,కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి ,కౌన్సిలర్ పుట్టపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో:**
భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. దళిత జాతి ఉద్ధరణ కోసం కొట్లాడిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, విజయ్ కుమార్,సర్దార్ ఖాన్, పరంజ్యోతి పాల్గొన్నారు.



## సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్

■ సత్యశోదక్ ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య

**సిరికొండ, విశాల భారతి:** భారతదేశ స్వాతంత్ర్యం కోసం, కుల రహిత సమాజ నిర్మాణానికి, సామాజిక సమానత్వానికి అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. శుక్రవారం పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని, సంఘసంస్కర్త డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్ 116వ జయంతి, జాతీయ సమతా దినోత్సవం సందర్భంగా బాబూజగ్జీవన్ రామ్ చిత్రపటానికి సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, జాతి జనులను విద్యావంతులుగా, ఆత్మాభిమానులుగా చేయాలన్న లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆదర్శనేత బాబూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, సతీష్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గోపూజ వాసవి మాత పారాయణం

**కల్వకుర్తి, విశాల భారతి:** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రపంచ శాంతి కోసం ప్రవచనకర్త జూలూరి స్వరూప రాణి నేతృత్వంలో శుక్రవారం గోపూజ, వాసవి మాత పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. గోవులకు పూజ చేయడం ఎంతో మేలు చేస్తుంది అన్నారు. రాష్ట్రంలోని 102 వాసవి మాత దేవాలయాలలో వాసవి మాత పారాయణం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని కల్వకుర్తిలో 93వ ఆలయం అని స్వరూప రాణి చెప్పారు. పారాయణం అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించి వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జూలూరు ప్రకాష్ , నరసింహులు గుప్తా, సంపత్ కుమార్ మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు

**మందమర్రి టౌన్, విశాల భారతి:** మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం 116వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రావు చిత్రపటానికి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా,దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బాబు జగ్జీవన్ రాం గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడుగా, సంఘసంస్కర్తగా, సమతా వాదిగా, రాజకీయవేత్తగా జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, టీఎంసీ ఇంచార్జ్ ఏ రఘురాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, విశాల భారతి:** ఊరుకొండ మండలం ఊర్కొండపేట గ్రామానికి చెందిన పోలె అంజలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా రూ.5వేలు తక్షణ సాయంగా అందజేశారు. అంజలయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యువజన కార్యదర్శి షైబాజ్, యువజన విభాగం మండల మాజీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఎస్సి



సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు రమేష్, గుండమోని మల్లేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్

**ధర్పల్లి, విశాల భారతి :** భారతదేశ మొదటి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా (DIEO) జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి కార్యాలయం నందు భారత తొలి ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం, కుల రహిత సమాజ నిర్మాణానికి, సామాజిక సమానత్వానికి అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో (DIEO) డి.ఐ.ఈ.ఓ. రవికుమార్, ప్రిన్సిపాల్ సంఘం అధ్యక్షులు చిరంజీవులు, రజియుద్దీన్, నారాయణ, తెలంగాణ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడి.విట్టల్ తదితరులు పాల్గొన్నారు



## మహాసభను విజయవంతం చేయండి

■ బీచ్యా నాయక్

**కల్వకుర్తి, విశాల భారతి:** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ జన జాతర భహిరంగ సభను విజయవంతం చేయాలని కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనజాతర భహిరంగ సభకు ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పార్టీ జాతీయ నేతలు పాల్గొని రాష్ట్ర జాతీయ గ్యారంటిలను ప్రకటిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో 15 పార్లమెంట్ స్థానాలు గెలవాలన్న పట్టుదలతో ఉన్నామన్నారు. తెలంగాణలో 15 పార్లమెంట్ స్థానాలు గెలిచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియమ్మకు కృతజ్ఞత చెబుదామన్నారు. గత బీర్ఎస్ ప్రభుత్వం పదిసంవత్సరాల పాటు అధికారంలో ఉండి అవినీతితో పాటు రూ.7 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అదొగతి పాలు చేశారని అన్నారు. అలాగే పదేళ్లపాటు ప్రధానిగా ఉన్న మోడీ, బీజేపీ ప్రభుత్వం మన దేశానికీ, మన ప్రాంతానికి ఏమి న్యాయం చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, మండల పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మయ్య, వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## జగ్జీవన్ రామ్ జీవితం ఈ తరానికి స్ఫూర్తిదాయకం

**కల్వకుర్తి, విశాల భారతి;** స్వాతంత్ర్య సమరయోధులు మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో యువతరం ముందుకు సాగాలని కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ.. దళిత బహుజనుల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహా మనిషి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించారని వారి సేవలని మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ, మండల సేవాలాల్ అధ్యక్షులు లక్ష్మయ్య, వర్కింగ్ అధ్యక్షులు రామచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

**సైదాపూర్, విశాల భారతి:** మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో యావత్ భారతదేశానికి విశేష సేవలు అందించిన మాజీ ఉపరాష్ట్రపతి అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని శుక్రవారం ఎమ్మార్పీఎస్,దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక రుగ్మతులపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతుడు బాబూజీ అని అన్నారు. భారత రాజకీయ చరిత్రలో ఆయనకున్న ప్రతిష్ఠ వేరొకరికి లేకపోవడం దళిత వర్గాలకు గర్వంగా ఉందన్నారు. కనీస వేతన చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఇండియన్ ట్రేడ్ యూనియన్ చట్టం, బోనస్ చెల్లింపుల చట్టం వంటి సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. ఈ దేశంలో బాబూజీ అని ప్రజల చేత పిలిపించుకున్న రెండో వ్యక్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో గాదపాక అశోక్, అనిల్, రాజయ్య, దాసరి సందీప్ కుమార్,రమేష్, విప్లవ్ కుమార్, మహేందర్,దాసరి రవీందర్, రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం చెంగల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ గడాల రఘుపతి మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం కు రూ.2203, కామన్ గ్రేడ్ ధాన్యంకు రూ.2183 ప్రభుత్వం మద్దతు ధర కలిగిస్తుందని తెలిపారు. కాబట్టి రైతులు దళరులకు ధాన్యంను అమూకోవద్దని సూచించారు. నాణ్యమైన ధాన్యంను కొనుగోలు కేంద్రంకు తీసుకురావాలని అన్నారు. తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు సుంకరి శ్రీనివాస్,రాజేశ్వర్, జీవన్,రమేష్,వసంత్ రెడ్డి,పురస్తపు శ్రీనివాస్,లదా గంగారాం, ఆర్మూర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## తుక్కుగూడ బహిరంగ సభను విజయవంతం చేయండి

■ మండ్ల దేవన్న నాయుడు

**వనపర్తి, విశాల భారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ లోని తుక్కుగూడలో శనివారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రకటన ద్వారా విలేకరులకు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన మరో అయిదు గ్యారెంటీలను తుక్కుగూడ భారీ బహిరంగ సభలో విడుదల చేస్తారని అన్నారు. సభకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



## అక్రమంగా నిల్వ చేసిన గన్ పౌడర్ స్వాధీనం

■ కన్నెబోయిన మహేందర్ పై కేసు నమోదు

**సైదాపూర్, విశాల భారత:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన గన్ పౌడర్ పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని జాగీరిపల్లి గ్రామంలో గన్ పౌడర్ నిల్వ చేశారనే సమాచారంతో హుజూరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్,సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యంలు తనిఖీ చేయగా హుజూరాబాద్ కు చెందిన కన్నబోయిన మహేందర్ ఒక రూంలో నిల్వ చేసిన గన్ పౌడర్ లభ్యమైంది. సుమారు 21 క్వింటాల 30 కిలోల గన్ పౌడర్ (142 కాటన్ బాక్సులు) స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ సుమారు 74,764 ఉంటుందని తెలిపారు. మహేందర్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా గన్ పౌడర్ నిల్వ చేసినా, విక్రయించినా, ట్రాన్స్ పోర్ట్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.







## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్, దొంచంద, ముప్కాల్ మండలం వెంచిర్యాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి,సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే అవకాశాన్ని జీవన్ రెడ్డికి కల్పించాలని సునీల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపాలెం లో గంజాయి కలకలం

- **మహిళా వద్ద నుండి 200 గ్రాముల గంజాయి**

**పాలకీడు, విశాలభారతి:** చింతల పాలెం మండల కేంద్రంలో మహిళ వద్ద నుంచి సుమారు 200గ్రాముల గంజాయిని పట్టణ పోలీసులు పట్టుకు న్నారు. ఈ గంజాయి విషయంపై గురించి ఎస్ఐ సైది రెడ్డి మాట్లాడుతూ నిందితురాలు గుగులోతు విజయ, ధర్మవరపు పాడు తండా జగ్గయ్యపేట మండలం, NTR జిల్లా, ఆంధ్రప్రదేశ్ చెందిన తను రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నది. పనిచేసు కునే క్రమంలో కొంతమంది తన స్నేహితులు ద్వారా గంజాయి త్రాగడం అలవాటు చేసుకుంది. ఇలా గంజాయి కొనే క్రమంలో డబ్బులు సరిపోక కొంత మొత్తంలో తక్కువ దరకి గంజాయికొని వాటిని చిన్న చిన్న ప్యాకెట్లు గా తయారు చేసి జగ్గయ్యపేట టౌన్ నుంచి ప్యాసింజర్ ఆటోలో వస్తూ చింతల పాలెం మీద గా మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ కూలీలకు, మరియు కొంతమంది తెలిసిన వాళ్ళకి ఎక్కువ మొత్తం డబ్బు లకు అమ్ముకునేది.ఈ గంజాయి అమ్మకం పై పక్కా సమాచారంతో చింతల పాలెం గ్రామ బస్టాండ్ సెంటర్ వద్దకు రాగానే పట్టుకొని ఆమే వద్ద ఉన్న 200 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు.



# ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీ వన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరిం చుకొని శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సం దర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలంద రూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అంతిరెడ్డి, సీనియర్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**విశాలభారతి,కీసర :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా అంబేద్కర్ సంఘం నేతలు నిర్వ హించారు. చిర్యాల ప్రధాన కూడలిలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర సంఘం నాయకులు రాపోలు రాములు,నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా రాపోలు రాములు మాట్లాడుతూ బాబు జగ్జివన్ రామ్ ఆశయాలను సాధించాలని అన్నారు. ఆనాడు బాబు జగ్జివన్ రామ్ పడ్డ కష్టాలు మామూలు కష్టాలు కాదు అని గుర్తు చేశారు.ఎన్నో అవమానా లు బరిచించి ఆయన అత్యున్నత స్థాయిలో ఎదిగిన మహను భవుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అం బేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్,ప్రధాన కార్యదర్శి తుడం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ళ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ కుమార్ రెడ్డి,ఉప అధ్యక్షుడు కుమార్,మాజీ ఎంపిపి రామరం సుజాత,భాస్కర్ గౌడ్,నాను నాయ క్,తిరుమల్ రెడ్డి,బొడ శ్రీనివాస్,పొలగోని సంతోష్ గౌడ్,జూపల్లి రవీందర్,మాజీ సర్పంచులు, గంగి సుధాకర్,మొరుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువు కెజీ.రూ.10

**ప్రకటించిన కమిషనర్ త్రిలేశ్వర్ రావు.**



**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోగల నివాస మరియు వాణిజ్య సము దాయాల నుండి సేకరించిన తడి చెత్త నుండి మన నగరపాలక సంస్థ యొక్క డంపింగ్ యార్డులో సేంద్రీయ పద్దతిలో తయారు చేయబడిన ఎరువు, నగ రపాలక సంస్థ కార్యాలయములో మరియు డంపింగ్ యార్డులో కే.జి.రూ.10.00 కి విక్రయించనున్నట్లు కమీషనర్ త్రిళేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలియజే సారు. ఇట్టి అవకాశాన్ని, ప్రకృతి ప్రేమికులు మరియు నగరపాలక సంస్థ ప్రజలందరూ వినియోగించుకోగ లరని కోరియున్నారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ లో నివాళులర్పిస్తున్న మధు యాష్ కి గౌడ్, సామ రమణారెడ్డి, షాలిని,నరసింహ యాదవ్, తదితరులు...



ఎల్బీనగర్లో జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కడి ప్రభాకర్ రెడ్డి.





# జన జాతరసభతో మారనున్నరాజకీయ సమీకరణలు

- **బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యేల వలసలు**
- **ఒకవైపు చేరికలు, మరో వైపు మ్యానిఫెస్టో..**
- **దేశం లో అధికారం వస్తామని కాంగ్రెస్ ధీమా**

**విశాలభారతి, సిటీ బ్యూరో :**



తెలంగాణ రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సమీకరనాలు చేపట్టింది. రా ష్ట్రవ్యాప్తంగా కీలక పరినామాలకు శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపిందేంకు సిద్దిమైంది. తుక్కుగూడ సభ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రావడానికి కారణమైందని ఆపార్టీ నేతలు భావిస్తున్నారహు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే స్థలంలో జనజాతర సభను నిర్వహించి ప్రజలకు హామీల వర్షం కురిపించేందుకు సిద్దమని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు.కాగా సీఎం రేవంత్ రెడ్డి సహా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు సైతం ఇప్పటికే సభా ప్రాంగణం ను పరిశీలించారు. సభను విజయవంతం చేసేందుకు శత విధాలుగా ప్రయత్నాలు చేపట్టారు. జన జాతర పేరుతో ప్రజలను ఐక్యం చేయడం ఒక వైపు, ఇతర పార్టీలకు చెందిన నేతలను పార్టీలో చేర్చుకునేందుకు రంగం సిద్దం చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరి చారమి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ బండి పుడ్ కావడం ఖాయమని పరోక్షంగా తెలిపారు. మరో వైపు కూత్బుల్లాపూర్ కు చెందిన బీజేపీ నేత కూన శ్రీశైలం గౌడ్ పార్టీ లో చేరేందుకు స్థానిక మల్కాజిరి గి నేతల చర్చలు నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షం లో పార్టీలో చేరేందుకు అంగీక రించినట్లు సమాచారం, అందుకోసం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కీలక పాత్ర పోషించారు. అందుకు సంబంధించిన పోటీ వివరాలను సైతం మీడియాకు అందించిరారు.బీఆర్ఎస్ కు చెందిన పలువురు ఎమ్మెల్యే ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. అందులో భాగంగా తుక్కుగూడలో తల పెట్టిన జనజాతర సభ వేధికగా కేంద్ర నేతల సమక్షం లో పార్టీ కండువాను కప్పి వారిని ఆహ్వానించేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు కసరత్తు చేపట్టారు. కాగా మొత్తం 12 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీలోకి చేరుతారని కాంగ్రెస్ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. అందులో తిల్లం వెంకట్రావు,కాలే యాదయ్య, గంగుల కమలా కర్,కోవ లక్ష్మి,అరికెపూడి గాంధీ, సుధీర్ రెడ్డి,ప్రకాష్ గౌడ్,కాలేరు వెంకటేష్,మాగంటి గోపీనాథ్,మాణిక్య రావు,బండారు లక్ష్మారెడ్డి,ముఠా గోపాల్ వీరందరు మూకుమ్మడిగా హస్తం గూటికి చేరుతారని కాంగ్రెస్ నేతలు చెపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీకి విజయా న్ని అందించాయి. ఇక తుక్కుగూడ వేదికగా దేశం కోసం కాంగ్రెస్ పార్టీ వెల్లడించే మ్యానిఫెస్టో వారికి కలి సివస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకోసం కేంద్ర కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ కు తరలి రావడం పార్టీకి మరింతం ఉత్సాహాన్ని నింపుతుందని తెలుస్తుం ది. ఒకవైపు చేరికలు, మరోవైపు కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఈ రెండు అంశాలు కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తే కేంద్రం లో అధికారంలోకి వస్తామని ఆ పార్టీ నేతలు ఆశిస్తు న్నారు. కలిసివస్తాయా లేదో ఎంపీ ఎన్నికల ఫలితాలు నిర్ధారించనున్నాయి. అప్పటివరకు కాస్త ఓపకపట్టా ల్సిందే మరి.





# మెదక్ లో గెలుపు మనదే

- **జన జాతరకు భారీగా తరలి వెళ్దాం**
- **కాంగ్రెస్ నేత కాట, ఎంపీ అభ్యర్ధి నీలం మధు**

**పటాన్ చెరు,విశాలభారతి:**
అందరం సమిష్టిగా ముందుకెళితే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి, మెదక్ పా ర్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి జన జాతర సభా సన్నాహక సమావేశం కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురం శ్రీ కన్వెన్షన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో చోటు చేసుకున్న ఘటనల ను మర్చిపోయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎం ఆర్ కార్యకర్తలు కలిసి సహకరించాలని నీలం మధు కోరారు. నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన అన్న లాంటివాడని ఇకపై తాము రామ, లక్ష్మ ణుల వలె కలిసివుండి, కాంగ్రెస్ పార్టీని ముందుకు తీ సుకెళ్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన జాతర సభకు మెదక్ పార్లమెంటు పరిధి నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

మెదక్ ఎంపీ ఎన్నికల్లో పటాన్ చెరు అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలో లక్షన్నర ఓట్ల మెజారిటీ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. గతంలో జరిగిన ఘటనలను తాము ఎప్పుడో మరి చిపోయామని, కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని అన్నారు. కలిసికట్టుగా పనిచేస్తే ఎన్నికల్లో కచ్చితంగా లక్షన్నర మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పటాన్ చెరు పార్లమెంట్ ఇంచార్జ్ శ్యామ్ గౌడ్, నియోజక వర్గస్థాయి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు, మున్సిపాలిటీ ప్రెసిడెంట్లు, పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు తదితరులు పా ల్గొన్నారు.

**కౌన్సిలర్ పావని రవీందర్ అధ్వర్యంలో.. ముస్లిం కుటుంబాలకు సేమియా, డ్రై ఫ్రూట్స్ పంపిణీ..**

తెల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పావని రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం రంజాన్ పండుగను పు రస్కరించుకొని కాలనీలోని 200 వందల ముస్లిం కుటుంబాలకు సేమియా, డ్రై ఫ్రూట్స్ పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. ముందుగా ముస్లిం పెద్దలు ప్రార్థనలు చేశారు. అనంతరం నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు చేయూతను అం దించేందుకు ముందుకు వచ్చిన పావని రవీందర్ లను ఈ సందర్భంగా అభినందించారు. ప్రధాని ఇందిరా గాంధీ హయాంలోనే ఈ ప్రాంతంలో బి హెచ్ఎల్ తో పాటు అనేక కంపెనీలు, నెలకొల్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమ వుతుందన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించా రన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సరిత శ్రీనివాస్ రెడ్డి, మంజుల, మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ సిపి రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాం రావు, జనరల్ సెక్రెట రీ సుధాకర్ రెడ్డి, అజీమ్, శ్యామ్ రావు, మహేందర్, ఖదీర్, రవిచారి, వాజిద్, రాజశేఖర్, మధు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ విజయగణపతి, రాజరాజేశ్వరి, శివాలయ సమేత శ్రీ సీతారామంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ జగద్గురువు శంకరాచార్య,శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా రణ్య భారతి స్వామి వారి కరములచే జరిగిన శ్రీ ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీని వాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు బలరాం యాదవ్, తిరుపతియాదవ్,దేవాలయం ప్రెసిడెంట్ ఎల్లారెడ్డి,రమేష్ యాదవ్,మల్లికార్జున రెడ్డి, శేఖర్,శ్రీ నివాస్ రెడ్డి,అవదీశ్, నారాయణ,ఓబుల్ రెడ్డి,వేణు, దయాకర్,నాగరాజు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# దవాత్ ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
దావత్ ఏ ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతిగా ని లుస్తాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్క రించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీ లో సాజిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందా నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని,రంజాన్ మాసం సంద ర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు,దైవ ప్రార్థన లతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియా లని ఆకాంక్షించారు.రంజాన్ మాసాన్ని పురస్కరిం చుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయమన్నారు.అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్, ప్రవీణ్ ,అక్బర్ ఖాన్,మంత్రి ప్రగడ సత్యనారా యణ,అంజద్ పాషా,భగత్, మహమ్మద్ మొహినుద్దీ న్,జిలాని, సుభాని, నయీమ్,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# సగరులను బీసీ 'ఏ' లోకి మార్చాలి

**మంత్రి శ్రీదర్ బాబుకు సగర సంఘం వినతి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం లో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చా లని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ వినతి పత్రాన్ని అందజేసింది. శుక్రవారం తుక్కు గూడలో సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మంత్రిని కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చే అంశాన్ని పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం గౌరవ సలహాదారులు కేపీ రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ గౌరవాధ్యక్షులు అక్కని వెంకటస్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, గ్రేటర్ సంయుక్త కార్యదర్శి నాగరాల రామకృష్ణ సగర తది తరులు ఉన్నారు.

# ప్రతిష్టాత్మకంగా తుక్కుగూడ జన జాతర సభ

- తుక్కుగూడ జన జాతర సభకు భారీ ఎత్తున ఏర్పాట్లు.
- కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్
- పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తుక్కుగూడ కాంగ్రెస్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కూకట్ పల్లి , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారరం జరగనున్న సభకు ఏర్పాట్లు పూర్తి శనివారం తుక్కుగూడలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిపోనున్నారు. ఇందుకు పార్టీ ఆధ్వర్యంలో 100 బస్సులను ఏర్పాటు చేశారు. కె పి హెచ్ బి, కైతలాపూర్ గ్రౌండ్ నుంచి యాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల వరకు అందరూ అక్కడకు చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించినట్లు ఆయన తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జండా ఊపి బస్సు యాత్రను ప్రారంభిస్తారని, అదే బస్సులో ఆయన కార్యకర్తలతో కలిసి తుక్కుగూడ సభా ప్రాంగణానికి చేరుకుంటారని ఆయన తెలిపారు. జన జాతరను తలపించే విధంగా తలపెట్టిన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ కార్యకర్తలు బస్సులు వెళ్లినప్పటికీ నేరుగా తుక్కుగూడ బహిరంగ సభకు వచ్చి హాజరు కావాలని బండి రమేష్ విజ్ఞప్తి చేశారు.



# బాబు జగ్జీవన్ రాం సేవలు చిరస్మరణీయం

**వీసీ ప్రో. రవీందర్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓయూలోని పూలేఅంబేద్కర్ సెంటర్ ఫర్ ఇంక్లూసివ్ అండ్ ఎంపవర్మెంట్ స్టడీస్ వారి ఆధ్వర్యంలో సెంటర్ లో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117వ, జయంతి వేడుకలను ఓయూ ఎస్సీఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రో.మంగు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయూ వీసీ ప్రో.రవీందర్ , రిజిస్ట్రార్ ప్రో. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రో.రవీందర్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య సమర యోధులు, అణగారిన వర్గాల హక్కుల కోసం అవిశ్రాంత సమరం చేసిన రాజకీయసామాజిక యోధులు, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ కి ఘనమైన నివాళి అర్పిస్తూ వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామర్స్ & బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.శ్రీరాములు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.చంద్ర శేఖర్, ప్రో.రేగ.రాజేందర్, ప్రో. సిహెచ్.శ్రీనివాస్, డైరెక్టర్స్ ప్రో.చల్లమల్ల.వెంకటేశ్వర్లు, ప్రో.శివరాంకృష్ణ, పలు పరిశోధక విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్ ముఖద్వారానికి భూమి పూజ

**బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి ప్రధాన ముఖ ద్వారానికి శుక్రవారం భూమి పూజ చేశారు. పార్టీలకు అతీతంగా బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వీరాంజనేయ శివాలయం ప్రధాన అర్చకులు పరాంకుశం వెంకటాచార్యులు బస్తీ వాసులతో ప్రత్యేక పూజలు చేయించి కమాన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చింతల్ లోని ఆర్ ఎన్ సి ఆసుపత్రి నిర్వాహకులు కమాన్ నిర్మాణానికి సహకరిస్తామని తెలియజేయడంతో పాటుగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్తి వాసుల తరపున ఆసుపత్రి యాజమాన్యానికి బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బస్తి మహిళలు ఆసుపత్రి నిర్వాహకుల ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ బస్తి అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడంతోపాటుగా భావితరాలకు ఉపయోగపడేలా బస్తీ రూపురేఖలను మార్చి సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. బస్తి అభివృద్ధి లో తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, బస్తి వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదర్శమైన బస్తీ కోసం ప్రతినిత్యం ప్రజల అందుబాటులో ఉంటానని చంద్రారెడ్డి తెలిపారు . కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, బస్తీ నేతలు చర్ల రామకృష్ణారెడ్డి, అనంత రాములు, ధర్మారావు, కిరణ్, శోభారాణి, శ్రీలత, సులోచన, కనకా రెడ్డి, విజయ్, రాజేష్, వనం ఆంజనేయులు, యాదగిరి మేస్త్రి, ముత్యం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు గౌడ్, సత్యనారాయణ గౌడ్, సతీష్ , శ్రీనివాస్, బాల్ రెడ్డి, నాయుడు, మల్లేష్ మేస్త్రి, రాజిరెడ్డి ,ఆరెన్సి హెచ్ ఆర్ శ్రీనివాస్ , వినయ్, కృష్ణ, ప్రసన్న, దివ్య, నవీన తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

**పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** భారత మాజీ ఉప బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ , బిఆర్ అంబేద్కర్ లా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘసంస్కర్త,స్వాతంత్ర్య సమరయోధుడిగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామన్నారు. వారు చూపిన మార్గంలో నడవడమే వారికి ఇచ్చే నిజమైన నివాళులు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# వసతులు లేని ఉపాధి హామీ

- పని ప్రదేశాల్లో కనిపించని సౌకర్యాలు
- జాడ లేని ప్రథమ చికిత్స కిట్లు, నీడ పరదాలు
- మంచి నీళ్ళు కరువే

**నూతనకల్,విశాలభారతి:** గ్రామీణ ప్రాంతంలో కూలీలకు ఉపాధి కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది .అందులో భాగంగానే ప్రతి కుటుంబానికి వందరోజుల పని దినాలను కలిపిస్తుంది .ఈ పథకంలో పనిచేసే కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని నిర్దేశించినప్పటికీని ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. గతంలో కూలీలు ఉపయోగించే గడ్డపార ,పారా, తట్ట, గొడ్డలికి డబ్బులు చెల్లించేవారు. ప్రస్తుతం ఆ చెల్లింపులు నిలిపివేయడంతో కూలీలు పనిముట్లు తేవాలంటే వెనకాడుతున్న పరిస్థితి నెలకొన్నది. గతంలో పని ప్రదేశాలలో కూలీలకు ఎండ తగలకుండా టర్పాలిన్ పట్టాలు అందించేవారు. అంతేకాకుండా పని ప్రదేశంలో గాయపడిన కూలికి ప్రథమ చికిత్స చేయడం కోసం ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉండేవి కానీ ఇప్పుడు అవి ఏవి అనిపించడం లేదు. కనీసం మంచినీటి వసతులు కూడా లేకపోవడంతో ఇంటి దగ్గర నుండి సీసాలలో మంచినీరు నింపుకొని వస్తున్న దుస్థితి నెలకొన్నది. గతంలో ప్రతి 20 మంది ఒక గుంపుగా ఏర్పడి అందులో ఒకరు మంచినీళ్లు అందించే వారు. వారికి మంచినీరు అందించినందుకు గాను ప్రత్యేకంగా చెల్లింపులు ఉండేవి కానీ ఇప్పుడు అవి ఏమీ లేవు. గతంలో ఈ సదుపాయాల కోసం అందించిన రుసుము ఇప్పుడు ఏమైంది అని పలువురు కూలీలు ప్రశ్నిస్తున్నారు.

**కూలీలకు సదుపాయాలు కరువు.**

ఉపాధి కూలీలకు కనీస సదుపాయాలు కల్పించడం లేదు. 2007లో కూలీలకు గడ్డపారలు అందించారు. 2001లో గ్రామ పంచాయతీకో టెంటు ఇచ్చారు. 2014లో గ్రూపుకో మెడికల్ కిట్ ఇచ్చారు. ఆ తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి పరికరాలు.. సదుపాయాలూ లేవు. వీటికి బదులు కూలీ సొంతంగా గడ్డపార సమకూర్చుకుంటే రోజుకు రూ.10లు వేతనంలో కలిపేవారు. తాగునీటికి మరో రూ.5లు అందించేవారు. అయితే కూలీల వేతనాలు రెండేళ్ల క్రితం నుంచి రాష్ట్రంలో కేంద్ర సర్వర్‌కు అనుసంధానం చేయడంతో అసలు సమస్య మొదలైంది. అప్పటి నుంచి కూలీలకు సదుపాయాలు కల్పించలేకపోగా, వాటికి బదులు ఇచ్చే డబ్బులు కూడా అందించని పరిస్థితి. కొన్ని చోట్ల నేల గట్టిగా ఉండి మట్టి తవ్వడం కష్టమవుతోంది. దీంతో కూలి గిట్టుబాటు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడ్డపారలు, పారలు వంటి పరికరాలను కూలీలే వెంట తెచ్చుకుంటున్నారు. గడ్డపారలకు మొన చేయించాలంటే వారానికి రూ.200ల వరకు ఖర్చు అవుతోందని, తామే భరించాల్సి వస్తోందని వాపోతున్నారు.

**రేట్ల పెంపు లేదు, కొలతలతో పేర కూలిలో కోతా**

చేసిన పనికి కొలతల ప్రకారం వేతనం చెల్లిస్తూండడంతో ఒక్కో కూలీకి రోజుకు రూ.150 నుంచి రూ.180ల వరకు మాత్రమే అందుతోంది. తాజాగా దినసరి కూలీ రేటును రూ.272ల నుంచి రూ.300లకు పెంచారు. రూ.28లు కూలీ రేటును పెంచినంత మాత్రాన తమకు ఒనగూరేదేమీ ఉండదని కూలీలు పెదవి విరుస్తున్నారు. అదే వ్యవసాయ, వ్యవసాయేతర పనులకు వెళితే రోజుకు రూ.400 నుంచి రూ.500 వరకు చెల్లిస్తున్నారు. ఈ కారణంగా ఉపాధి పనులకు కూలీలు ఆసక్తి చూపడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**జాడలేని ప్రథమ చికిత్స కిట్లు**

ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ప్రమాదవశాత్తు గాయాలయితే ప్రథమ చికిత్స చేసేందుకు కిట్లు అందుబాటులో ఉండేవి. అవి ఇప్పుడు ఎక్కడ కనిపించడం లేదు .ప్రమాదవశాత్తు గాయాలయితే నేరుగా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్నారు. స్వల్ప గాయాలకు గ్రామంలోని ఆర్ఎంపీల దగ్గర సొంత డబ్బులతో చికిత్స చేయించుకుంటున్నారు.

## నీడ పరదాలు ఏర్పాటు చేయాలి



ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో గతంలో ప్రతి గ్రూపు ఒక టార్పలిన్ పట్టాను అమర్చుకొని పనిచేసేవారు. ప్రస్తుతం ఆ సదుపాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండొచ్చిన వానొచ్చినా తలదాచుకోవడానికి కష్టమవుతుంది. అధికారులు స్పందించి నీడ పరదాలను ఏర్పాటు చేయాలి.

- దగ్గుల మల్లయ్య

## ప్రథమచికిత్స కిట్లు కావాలి



ఉపాధి హామీ పని నిర్వహిస్తున్న క్రమంలో అనుకోకుండా గాయాలు అయినప్పుడు తక్షణమే చికిత్స చేయడానికి ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి .వేసవికాలంలో డిహైడ్రేషన్ కి లోనైనప్పుడు త్వరగా శక్తి అందించడం కొరకు ఓఆర్ఎస్లను అందుబాటులో ఉంచాలి.

-దేశోజు మదు
ఐఎఫ్టియు జిల్లా సహాయక కార్యదర్శి



అన్నపూర్ణ మెస్ వెనకాల అయ్యప్ప సొసైటీలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం



అయ్యప్ప సొసైటీ తాజా కిచెన్ హోటల్ వెనకాల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం



చందానాయక్ తండకు వెళ్ల దారిలో నిలుస్తున్న భారీ అక్రమ నిర్మాణం

# గురుకుల్ ట్రస్ట్‌లో గోల్మాల్

- ట్రస్ట్ భూముల్లో అక్రమార్కుల దర్జా
- నాడు కూల్చివేసిన చోట నేడు భారీ భవన నిర్మాణాలు
- చేతులు మారుతున్న స్థలాలు ఆపై అక్రమ నిర్మాణాలు
- తెర వెనక పలువురు కీలక నాయకులు
- అధికారుల అండ అవినీతి దందా
- ఒక్కో ఫ్లోర్ కు 1-2 లక్షల వరకు వసూళ్లు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఇంతకుముందు కూలగొట్టిన గురుకుల్ భూముల్లోనే అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఐదు నుంచి ఏడు అంతస్తుల ఎత్తున విలాసవంతమైన భారీ భవంతులు వెలిశాయి. వెలుస్తున్నాయి కూడా.! గురుకుల్ ట్రస్ట్ భూములు ఉన్న సర్వే ఆఫ్ ఇండియా ,అయ్యప్ప సొసైటీల్లో గతంలో కూల్చివేసిన అనేక భవనాలు ఇప్పుడు మళ్లీ అంతకు రెట్టింపు ఎత్తులో నిర్మాణం అవుతున్నాయి. ట్రస్ట్ భూముల్లో ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా పట్టించుకునే వారు లేరు. అక్రమ నిర్మాణాల గురించి తెలిసినా అధికారులు చర్యలు తీసుకోవడంలేదు.తెలంగాణ రాష్ట్రం అప్పుడే ఏర్పడింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ 2014, జూన్ 2న, అధికార పగ్గాలు చేపట్టారు. సరిగ్గా ఇరవై ఒకటో రోజు అంటే జూన్ 23న పోలీసు ఉన్నతాధికారులు, మంత్రులు,ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గురుకుల్ ట్రస్ట్ భూములను రక్షించాలని ఆదేశించారు.అయ్యప్ప సొసైటీ లోని అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. అనేక అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు.స్థానికుల నుంచి వ్యతిరేకత వచ్చినా అక్రమ నిర్మాణాలను సహించేది లేదంటూ జిహెచ్ఎంసి,రెవెన్యూ అధికారులను రంగంలోకి దింపి మరీ కూల్చివేశారు.చూస్తూ ఉండగానే పదేళ్లు గడిచాయి. ప్రభుత్వాలు మారాయి. కానీ ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో ప్రభుత్వాలు మారిన ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది. గురుకుల్ భూముల్లో గతంలో 24 నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు.11 భవంతుల కు తాళాలు వేశారు.మరి కొన్ని ఇళ్లకు నీరు,కరెంటు కనెక్షన్లు నిలిపివేశారు.అక్రమ నిర్మాణాలను గుర్తించిన ఇళ్లు, భవంతులపై ఇవి అక్రమ నిర్మాణాలు అని రాశారు. ఒక్క అయ్యప్ప సొసైటీలోనే 125 భవనాలపై ఇలా అక్రమ నిర్మాణాలు అంటూ రాశారు. కొందరు బలహీనులు, అండదండా లేనివారు కొట్టేసిన ఆ మొండి గోడలు చూస్తూ దిగాలుగా గడుపుతుంటే, కొందరు మాత్రం నేతలు, అధికారుల ప్రోద్బలంతో గతంలో కూల్చివేసిన స్థలాల్లోనే ఇప్పుడు కొందరు దర్జాగా మళ్లీ నిర్మాణాలు చేపట్టారు. అయ్యప్ప సొసైటీ లో 24 చోట్ల అక్రమ నిర్మాణాలను కూల్చివేయగా వాటిలో 28 చోట్ల పెద్ద,పెద్ద భవంతులు వచ్చేశాయి. సగం కొట్టిన భవనాలపై మరిన్ని అంతస్తులు వెలిశాయి. ఎలాంటి సెట్ బ్యాకు లేకుండానే పెద్దపెద్ద భవంతులు నిర్మిస్తున్నారు. ఇందులో పెద్ద తలకాయలు పేర్లు కూడా వినిపిస్తున్నాయి. బంధువులు,బావమర్దులు, అత్తమామల పేర్లతో అధికారులు,నేతలు విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టారు.అయ్యప్ప సొసైటీ ప్రధాన రహదారిపై పదేళ్ల కిందట ఇళ్లు ఉండేవి. వాటి స్థానంలో ఇప్పుడు అపార్ట్మెంట్ లొచ్చాయి.ఇందుకు కారణం లేకపోలేదు.కూల్చివేతలు తర్వాత అత్యధిక స్థలాలు ఇక్కడ చేతులు మారాయి. ఉదాహరణకు ఇక్కడ రాయలసీమకు చెందిన వ్యాపారికి ఇక్కడ నాలుగు ప్లాట్లు ఉండేవి. వాటన్నింటిని ఆయన 20162017 మధ్యన తక్కువ ధరకే తెగి నమ్ము కోవాల్సి వచ్చింది. వాటి స్థానంలో ఇప్పుడు అపార్ట్మెంట్లు వెలిశాయి.గజం రూ.15 నుండి 20 వేలకు అమ్ముకుంటే, ఇప్పుడు అక్కడ రూ. లక్షకు పైనే పలుకుతోందని వాపోయారు.ఇటువంటి లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగాయి.వీటి వెనుక కొందరు రాజకీయ నేతలు,అధికారుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సాధారణంగా అనుమతి లేనిదే ప్రహరీ గోడ నిర్మించేందుకు కూడా జిహెచ్ఎంసి,రెవిన్యూ సిబ్బంది అంగీకరించరు. కానీ ఇలా చేతులు మారిన స్థలాలలో ఆగమేఘాలపై నిర్మాణాలు సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏకంగా 5 నుండి 7 అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి.

**కొందరికి కల్పవృక్షం గా మారిన అయ్యప్ప సొసైటీ..**

ప్రజా ప్రతినిధుల నుంచి మీడియా ప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరికి అయ్యప్ప సొసైటీలోని అక్రమ నిర్మాణాలు కల్పవృక్షంగా మారాయి. నిర్మాణం చేపట్టే స్థలాన్ని బట్టి వీరు వసూళ్లు చేస్తున్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు, స్థానిక నేతలు కలిసి ఈ దందా నిర్వహిస్తున్నారు. ఫ్లోర్ కు ఇంతా అని ధర నిర్ణయిస్తున్నారు. భవంతుల సైజును బట్టి రూ. లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. పెద్ద,పెద్ద నిర్మాణాలకు సైతం 15 రోజులకు ఒకసారి వచ్చి వసూలు చేస్తున్నారు. వీటిని స్థానికంగా ఉన్న అన్ని శాఖలకు చెందిన వారు పంచుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక ఇక్కడ కొంతమంది విలేకరులు అక్రమ నిర్మాణదారులకు, అధికారులకు మధ్య, మధ్యవర్తిత్వం నెరిపి అందిన కాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## నిర్మాణాలు చేపట్టకూడదని నిషేధం ఉన్నా బేఖాతరు..

గురుకుల్ ట్రస్ట్ భూములకు సంబంధించి ట్రస్టుకు, ప్రభుత్వానికి ఆయా సొసైటీలకు మధ్య కోర్టులో వివాదం నడుస్తోంది. ఇక్కడ నిర్మాణాలు చేపట్టడంపై కోర్టు నిషేధం విధించింది. ఇక్కడ స్థలాలు కొన్నవారికి క్రమబద్ధీకరించి వచ్చిన సొమ్ముతో ట్రస్ట్ కు భూములు కొనివ్వాలని కోర్టు 2015లో ఆదేశించింది. దీనిపై కొందరు రివ్యూ పిటిషన్ వేశారు. వీటిని కూడా హైకోర్టు కొట్టేసింది. అయితే ఈ భూములకు సీలింగ్ వర్తిస్తుందని అందువల్ల వాటిని అమ్మగా వచ్చే ఆదాయం తమకే దక్కాలని ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీంతో వివాదం పరిష్కారం అయ్యేంతవరకు ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు ఆదేశించింది. అయినా నిర్మాణాలు ఆగలేదు సరికదా రోజురోజుకు విచ్చలవిడిగా నిర్మిస్తూనే ఉన్నారు. ఇకనైనా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




## పుష్ప -2 ద రూల్‌లో పవర్‌ఫుల్ శ్రీవల్లి

ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న పుష్ప-2 ది రూల్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆకాశమే హద్దుగా అంచనాలు వున్నాయి. అయితే పుష్ప ది రైజ్ చిత్రంలో శ్రీవల్లిగా నటించి తన నటనతో అందర్ని అలరించి నేషనల్ క్రష్‌గా మారిపోయిన రష్మిక మందన్న పాత్ర పుష్ప-2 ది రూల్‌లో తనదైన పర్‌ఫార్మెన్స్‌తో ఆకట్టుకోబోతుంది. ఈ రోజు రష్మిక మందన్న పుట్టినరోజు సందర్భంగా పుష్ప -2లో ఆమె పాత్ర గెటప్‌ను రివీల్ చేస్తూ ఓ స్టనింగ్ పోస్టర్‌ను వదిలారు మేకర్స్. ఈ పోస్టర్ చూసిన వాళ్లంతా రష్మిక ఈ చిత్రంలో పవర్‌ఫుల్‌గా కనిపించబోతుందని అంటున్నారు. ఏప్రిల్ 8న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## "ది గర్ల్ ఫ్రెండ్" పోస్టర్ రిలీజ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ , మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఇవాళ రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రశ్మిక సింపుల్ మేకోవర్ లో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. "ది గర్ల్ ఫ్రెండ్" లో ఆమె కాలేజ్ స్టూడెంట్ గా నటిస్తున్నట్లు పోస్టర్ ద్వారా తెలుస్తోంది. వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కుతున్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఇప్పటికి 60 శాతం షూటింగ్ పూర్తయింది.

## అశోక్ గల్లా బర్త్ డే స్పెషల్ 'దేవకీ నందన వాసుదేవ' ప్రోమో

'హీరో' చిత్రంతో సక్సెస్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చిన సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రస్తుతం గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం లో 'దేవకీ నందన వాసుదేవ'చేస్తున్నారు. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం. 1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. గతంలో కథా నాయకుడి పాత్రను పరిచయం చేసిన టీజర్ సినిమా ప్రిమైజ్ ని ప్రజెంట్ చేసింది. టీజర్ కు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు అశోక్ గల్లా పుట్టినరోజు సందర్భంగా సర్ప్రైజ్ ట్రీట్ తో ముందుకు వచ్చారు మేకర్స్. ఏమయ్యిందే ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. ఇటీవలి కాలంలో అనేక చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లను అందించిన సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఆకట్టుకునే బీట్‌లతో అద్భుతమైన పాటని అందించారు. ఈ పాట అశోక్ గల్లా తన లవ్ వారణాసి మానస పట్ల చూపుతున్న ఆరాధనను చూపుతుంది. ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ తమ రిలేషన్ ని సీక్రెట్ గా వుంచుతారు.



## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో అశోక్ గల్లా



యువ కథానాయకుడు అశోక్ గల్లా తన తదుపరి చిత్రం కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో చేతులు కలిపారు. సితార పతాకంపై ప్రొడక్షన్ నెం.27 గా ఈ చిత్రం రూపుదిద్దుకోనుంది. ఏప్రిల్ 5న అశోక్ గల్లా పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ప్రేమ, హాస్యం మేళవింపుతో ఈ తరం మెచ్చే అందమైన కథతో రాబోతుంది. చిత్ర ప్రకటనకు సంబంధించి విడుదల చేసిన పోస్టర్ ను బట్టి చూస్తే.. ఈ చిత్ర కథ అమెరికాలో జరుగుతుందని అర్థమవుతోంది. "ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ"తో కూడిన పోస్టర్ డిజైన్ ఆకట్టుకుంటోంది. "హ్యాపీ బర్త్‌డే అశోక్" అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసింది చిత్ర బృందం. అలాగే ఇది నేటి తరం యువతకు సులభంగా చేరువయ్యే చిత్రంగా కనిపిస్తోంది. 'ప్రేమమ్', 'భీష్మ', 'భీమ్లా నాయక్', 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి విజయవంతమైన చిత్రాలతో అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే సినిమాలను అందించే నిర్మాణ సంస్థగా పేరు తెచ్చుకున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్.. అనతి కాలంలోనే తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థలలో ఒకటిగా ఎదిగింది. అలాంటి సితార సంస్థ నుంచి వస్తున్న సినిమా కావున, యువత మెచ్చే అంశాలతో పాటు కుటుంబ సమేతంగా చూసి ఆనందించేలా ఉంటుందని ఆశించవచ్చు. నిర్మాతలు ఇంకా ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించలేదు కానీ ఈ చిత్రం ఖచ్చితంగా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.


## మే 3న సత్యదేవ్ 'కృష్ణమ్మ' రిలీజ్



పక్కా కమర్షియల్ సినిమా అయినా, ఎక్స్ పెరిమెంటల్ మూవీ అయినా నటనకు ప్రాధాన్యముందంటే, ఆటోమేటిగ్గా అందరి చూపులూ హీరో సత్య దేవ్ వైపు తిరగాల్సిందే. సినిమా రంగంలో ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా, ఒక్కో మెట్టూ ఎక్కుతూ తానేంటో ప్రూవ్ చేసుకుంటున్నారు హీరో సత్యదేవ్. ఆయన నటించిన లేటెస్ట్ సినిమా కృష్ణమ్మ. రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీగా కృష్ణమ్మ మూవీ తెరకెక్కుతోంది. వి.వి. గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అరుణాచల క్రియేషన్స్ పతాకంపై రూపొందిస్తున్నారు. కొరటాల శివ సమర్పిస్తున్న సినిమా ఇది. కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని మే 3 గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా... నిర్మాత కృష్ణ కొమ్మలపాటి మాట్లాడుతూ ''రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీగా తెరకెక్కించిన సినిమా ఇది. టైటిల్ కృష్ణమ్మ అని ఎందుకు పెట్టామో, సినిమా చూసినప్పుడు ప్రతి ఒక్కరికీ అర్థమవుతుంది. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను సెలక్ట్ చేసుకుంటూ, ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు పొందిన సత్యదేవ్ కచ్చితంగా ఈ సినిమాతో మరో రేంజ్‌కి చేరుకుంటారు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కి, పాటలకి చాలా మంచి స్పందన వస్తోంది. కాలభైరవ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి వేసవి కానుకగా మే 3న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం'' అని అన్నారు. దర్శకుడు వి.వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ ''స్నేహానికి ఉన్న విలువను ఈ చిత్రంలో చూపిస్తున్నాం. టైటిల్ సాంగ్‌లోనే హీరోకి, అతని స్నేహితుల మధ్య ఉండే అనుబంధాన్ని చూపించాం. ఇంటెన్స్ థ్రిల్లర్ కథతో ఈ చిత్రం రూపొందుతోంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సమ్మర్‌కి ఓ బెస్ట్ సినిమా చూశామనే భావన ప్రేక్షకులకు తప్పక కలుగుతుంది'' అని చెప్పారు.

## మంజుమ్మల్ బాయ్స్ కు క్లీన్ U సర్టిఫికేట్

దర్శకుడు చిదంబరం మలయాళ సెన్సేషన్ 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో సెన్సార్‌తో సహా అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేసింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లీన్ U సర్టిఫికేట్ ఇచ్చింది. 2 గంటల 15 నిమిషాల క్రిస్ప్ రన్‌టైమ్ లాక్ చేశారు. ప్రముఖ పాన్-ఇండియా ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి తెలుగు హక్కులను సొంతం చేసుకుని, ఈ ఇండియన్ బాక్సాఫీస్ సెన్సేషన్ ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. పరవ ఫిలింస్ బ్యానర్‌పై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని ఈ చిత్రాన్ని నిర్మించారు. మంజుమ్మల్ బాయ్స్ 2006లో కొడైకెనాల్‌లోని గుణకేవ్‌లో చిక్కుకున్న స్నేహితుడిని రక్షించిన మంజుమ్మెల్ అనే గ్రామానికి చెందిన యువకుల నిజ జీవిత అనుభవం ఆధారంగా రూపొందించబడిన సర్వైవల్ థ్రిల్లర్. ఈ చిత్రంలో సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



## 'సారంగదరియా' నుంచి సాంగ్ రిలీజ్



రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకం పై చల్లపల్లి చలపతిరావు గారి దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. ఎం. ఎబెనెజర్ పాల్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ సినిమా నుంచి శుక్రవారం మేకర్స్ 'అందుకోవా...' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. విలక్షణ నటుడు, హీరో నవీన్ చంద్ర చేతుల మీదుగా పాట విడుదలైంది. సాంగ్‌ను విడుదల చేసిన నవీన్ చంద్ర 'సారంగదరియా' చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. 'అందుకోవా..' అనే లిరికల్ సాంగ్ విషయానికి వస్తే.. పాటను లెజెండ్రీ సింగర్ కె.ఎస్.చిత్ర ఆలపించారు. ఇదొక ఇన్‌స్పిరేషనల్ సాంగ్. ఏదైనా లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఇబ్బందులు వస్తాయి. కానీ చాలా ధైర్యంగా ముందుకు సాగాలని చెప్పేలా, స్ఫూర్తిని నింపేలా పాట ఉంది. రాంబాబు గోశాల పాటను రాశారు. ఈ సందర్భంగా... చిత్ర నిర్మాతలు ఉమాదేవి, శరత్ చంద్ర చల్లపల్లి మాట్లాడుతూ '' మా 'సారంగదరియా' సినిమా నుంచి 'అందుకోవా..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేసిన హీరో నవీన్ చంద్రగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు.లెజెండ్రీ సింగర్ చిత్రగారు మా పాటను పాడటం మాకెంతో సంతోషంగా ఉంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తాం'' అన్నారు. డైరెక్టర్ పద్మారావు అబ్బిశెట్టి(పండు )మాట్లాడుతూ '''సారంగదరియా' మూవీ తో దర్శకుడిగా పరిచయమవుతున్నాను. ఒక మధ్యతరగతి ఫ్యామిలీ లో జరిగిన కొన్ని ఘర్షణల తో కథ ఉంటుంది. చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. మా మూవీ నుంచి చిత్రగారు పాడిన 'అందుకోవా..' పాటను విడుదల చేయటం చాలా హ్యాపీగా ఉంది. పాటను విడుదల చేసిన హీరో నవీన్ చంద్రగారికి స్పెషల్ థాంక్స్'' అన్నారు.



## ఇండియా టాప్ 3 లిస్టులో 'సేవ్ ది టైగర్స్'

ఇటీవల డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతూ ఇటు యూత్, అటు ఫ్యామిలీ ఆడియెన్స్ అందరినీ మెప్పిస్తోన్న వెబ్ సిరీస్ 'సేవ్ ది టైగర్స్' సీజన్ 2. దక్షిణాదిలోనే కాదు.. ఇండియా మొత్తంలో ఈ సిరీస్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ షోగా నిలిచింది. ఈ విజయం ఎంత పెద్దదిగా నిలిచిందంటే ఇండియాలో ఏ ఓటీటీలో మాధ్యమంలోనైనా టాప్ 3 స్థానంలో సేవ్ ది టైగర్స్ షో సత్తా చాటింది. ఇండియాలోనే అన్ని ఓటీటీ మాధ్యమాల్లో వచ్చిన రీసెంట్ వెబ్ సిరీస్‌ల్లో టాప్ 3 స్థానంలో సేవ్ ది టైగర్స్ నిలవటంపై షో రన్నర్ మహి వి.రాఘవ్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ "సేవ్ ది టైగర్స్ సిరీస్‌ను ఎక్కువగా చూసి పెద్ద విజయాన్ని అందించటం చాలా సంతోషంగా ఉంది. రెండు సీజన్స్ ఇంత పెద్ద విజయాన్ని సాధించటం సాధారణమైన విషయం కాదు. పెళ్లి, మానవ సంబంధాలను ఆధారంగా చేసుకుని చక్కటి కథలను ఆవిష్కరిస్తే అవి మంచి విజయాలను సాధిస్తాయని దీంతో రుజువైంది. కామెడీ వెబ్ షోలను ప్రేక్షకులు ఫ్యామిలీ చిత్రాలను భావిస్తారని నమ్మకం కుదిరింది" అని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలను తెలియజేశారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.